# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాసపత్రిక

ఏప్రిల్ 2024

రు. 20/-



## క్రోధి ఉగాది శుభాకాంక్షలు



# కే. శే. శాంతి స్వరూప్

## మొట్టమొదటి తెలుగు టివి న్యూస్ రీడర్



## ఎలెక్షన్ సభలు




# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

ఏప్రిల్ 2024

సంపుటి -13 సంచిక - 7



వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| బ్రహ్మ ఖండం | 8 |
| పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు | 10 |
| వార్తా విశేషాలు | 16 |
| సంభాషణ సంస్కృతం | 22 |
| థైరాయిడ్ సమస్య | 27 |
| ఆశావహ దృక్పథం | 29 |
| భయం అంటే ఏమిటి | 31 |
| మనం మరచిపోతున్న ఉగాది | 34 |
| ముదిమి నిర్వేదం | 37 |
| మహాత్ముని సాక్షిగా | 38 |
| త్రిమితీయం | 41 |
| మన తెలుగు భాష | 46 |
| గళ్ళనుడి కట్టు | 49 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు

చైతన్యం సంకల్పబలం పాఠక దేవుళ్లకు రచయితలకు, రచయిత్రులకు, గాయనీ గాయకులకు, క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. ఈ మాసంలోనే 17 వ తేదీన వచ్చే శ్రీరామ నవమి శుభాకాంక్షలు కూడా మన పాఠక దేవుళ్లకు, అందరికీ అందజేస్తోంది మన చైతన్యం సంకల్పబలం.

## ఉగాది విశిష్టత

మన ఉగాది విశిష్టత, ఉగాది గురించిన విశేషాలు పురాణాల ప్రకారం తెలుసుకుందామా! ఉగాది పండుగ తెలుగు వారికి సంవత్సరంలో మొదటి పండుగ . దీనికి యుగాది అని కూడా పేరు. యుగాది అనగా యుగ + ఆది అని అర్ధం. యుగము అనగా జత అని, అంటే ఉత్తరాయణం, దక్షిణాయనం. ఈ రెండింటిని కలిపి మనం ఒక సంవత్సరంగా పిలుస్తాము. అది ఈ ఉగాది రోజు నుండి మొదలవుతుంది. మరోలా వివరించాలంటే ఉగాది అనగా 'ఉ' అంటే నక్షత్రం, 'గ' అనగా గమనం అంటే నక్షత్ర గమనం ఈ రోజు నుండి లెక్కించడం ప్రారంభం అవుతుంది అని చెప్పుకుంటాం. ఉగాది పండుగ ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వస్తుంది . ఉగాది పండుగను తెలుగు సంవత్సరాది అని కూడా అంటారు .ఈ సంవత్సరంలో క్రోధి నామ సంవత్సరం ఏప్రిల్ 9 నుంచి మొదలు కాబోతోంది. అసలు ఈ క్రోధి నామ సంవత్సరం అంటే అర్ధం ఏమిటి? ఎటువంటి పరిస్థితులు ఎదురవుతాయి? పండితులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం ...

2024 ఏప్రిల్ 9 వ తేదీ శుక్లపక్ష పాడ్యమి మంగళవారం ఉగాది పండుగ. క్రోధి నామ సంవత్సరం అంటే క్రోధమును కలిగించేది అని సిద్ధాంతులు అంటున్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు క్రోధము, ఆవేశంతో వ్యవహరిస్తారట. కుటుంబ సభ్యుల మధ్య క్రోధముల వంటివి కలగటం, దేశంలో రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయా-లు, క్రోధములు కలగటం, దేశాల మధ్య కోపావేశాలు, యుద్ధ వాతావరణం వంటివి కలగడం వంటి సూచనలు అధికంగా ఉన్నాయని పండితులు చెబుతున్నారు. దీనికి పరిష్కార మార్గంగా, మనకి కష్టాలు వచ్చినప్పుడు భగ-వంతుడిని ఎలా ప్రార్దిస్తామో, అలాగే ఇటువంటి సమయంలో ప్రజలంతా భగవంతుడి ఆరాధనలో నిమగ్నమై, ఎక్కువ సమయాన్ని భగవంతుడి కోసం కేటాయించి ప్రశాంతంగా గడపడానికి ప్రయత్నిస్తే, సమస్యలు కొంత వరకు రాకుండా చూసుకోవచ్చు.

2021 వ సంవత్సరంలో ఉగాది రోజున మన వీడియో పత్రిక ప్రారంభమై మన రచయితల సహాయ సహకారంతో, పాఠక దేవుళ్ళ ఆదరణతో మన పత్రిక మూడు వసంతాలు పూర్తి చేసుకుని నాలుగో వసంతంలోకి అడుగుపెట్టింది. వీడియో పత్రికతో పాటు మన సంగీతానికి కూడా స్థానం కలిగించాలి అని ప్రజలు కోరుకోవ-డం తో "స్వర రాగ ప్రవంతి" అనే పేరుతో శీర్షిక కూడా మన పత్రిక ప్రారంభించడం జరిగింది. ఎందరో గాయనీ గాయకులు తమ గాన మాధుర్యాన్ని ప్రేక్షకులకు అందిస్తున్నారు. అలాగే గాయనీ గాయకులంతా ప్రపంచవ్యాప్తం-గా ప్రేక్షకుల నుండి ఎంతో అభిమానాన్ని పొందుతున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. చాలామంది మెసేజ్ పెట్టడానికి బద్ధకిస్తున్నాం అని, మాకు కామెంట్ సెక్షన్ అర్ధం కావడం లేదు అని, నాకు ఎప్పటికప్పుడు ఫోన్ చేసి, వారి అభినందనలు తెలుపుతున్నారు. యు ట్యూబ్ కిందే కామెంట్ అని వ్రాసి ఉంటుంది. అందరూ గమనించి కామెంట్స్ రాయడం, అలాగే సబ్స్క్రయిబ్ కూడా చేసుకుంటే, ప్రతి నెలా మీకు వస్తుంది.

అంతే కాదు మన పత్రిక 2021 లో "ఏషియన్ వరల్డ్ రికార్డ్స్, ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" మీ

అందరి ఆదరణతో, సహకారంతో పొందడం జరిగింది. మన "చైతన్యం సంకల్పబలం వీడియో" పత్రికను, అలాగే "స్వర రాగ ప్రవంతిని" ఆదరిస్తు న్న ప్రేక్షకులకు మా రచయితలూ, గాయనీ గాయకుల తరపున, చైతన్యం సంకల్పబలం పత్రిక తరపున, వీడియో పత్రిక తరపున పాఠకులకు, వీడియో ప్రేక్షకులకు ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు,

ఈ ఏప్రిల్ నెలలోనే 17 వ తేదీన శ్రీరామ నవమి. దశావతారాల్లో ఏడవ అవతారంగా, రావణ సంహారార్ధమై, శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి గురువారం పునర్వసు నక్షత్రంలో, కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు జన్మించారు. ప్రతి సంవత్సరం శ్రీరామ నవమికి పూజలు చేసి, సీతా రాములకు కళ్యాణం చేసి, పండుగ జరుపుకుంటాము.శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో జరగనున్న శ్రీ రామచంద్రుల కల్యాణోత్సవం తలంబ్రాలు ఈ ఏడాది కూడా భక్తులకు అందజేసేందుకు తెలంగాణా ఆర్టీసీ సిద్ధమైంది. ఈ తలంబ్రాలు కావాలనుకునే భక్తులు టీఎస్ఆర్ టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లలో తలంబ్రాలను బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించారు .

తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగ భగలు

తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ లో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ప్రజలంతా పగలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకుండా ఉండాలి అని వైద్యులు చెబుతున్నారు. రాజకీయ నాయకులు తమ ఓట్లు కోసం ప్రజలను ఎండల్లో ఇబ్బంది పెట్టి వాళ్ళ ప్రాణాలతో చెలగాటమాడొద్దు. ప్రజలారా ... ఈ రోజు వారిచ్చే డబ్బులకి ఆశపడి, కుటుంబాలు నాశనం చేసుకోకండి అని చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది. తెలంగాణలో అన్ని జిలాల్లో దాదాపు 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నల్గొండ జిల్లా నిడమానూరులో అత్యధికంగా 43. 5 డిగ్రీల ఉష్ణోగత నమోదైంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని , మధ్యాహ్నం వేళ వృద్ధులు, పిల్లలు బయటకు రావద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఒక్కసారిగా వాతావరణ మార్పులు ... అనూహ్యంగా పెరిగిన ఉష్ణోగ్రతలు ... ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాత్రి కూడా వాతావరణం వేడిగా ఉంటోంది. వడగాల్పులు వీస్తున్నాయి. 2024 లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా సహా దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో వేసవి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ విభాగం ఇప్పటికే సూచించింది. సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు వడగాల్పుల తీవ్రత కొన సాగనుందని, ఏప్రిల్ మొదటి రెండు మూడు రోజుల్లోనే 43 డిగ్రీలు దాటినా ఉష్ణోగ్రతలు ముందు మే నెలలో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఉప్పల్ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి సందడి

ఉప్పల్ క్రీడా మైదానంలో సీఎం రేవంత్ రెడ్డి సందడి చేశారు. ఐపీఎల్ మ్యాచ్ ను వీక్షించేందుకు ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి మ్యాచ్ ను తిలకిస్తున్నారు. రేవంత్ రెడ్డి ని చూసిన క్రికెట్ అభిమానులు సీఎం అని అంటూ కేరింతలు కొట్టారు. అంతే కాదు ప్రముఖ సినీ నటులు చిరంజీవి, వెంకటేష్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కూడా మ్యాచ్ తిలకించారు.

తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కన్ను మూత

తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ రెండు రోజుల క్రితం గుండెపోటుతో యశోద ఆసుపత్రిలో చేరి, అక్కడ

చికిత్స పొందుతూ, శుక్రవారం (74) కన్నుమూశారు. తెలుగులో తొలిసారి 1983 నవంబర్ 14 నుంచి దూరదర్శన్ లో వార్తలు చదివారు. తెలుగు ప్రజలకు పరిచయం అక్కరలేని పేరు ఆయనది. పదవీ విరమణ చేసే వరకు దూరదర్శన్ పని చేసి, లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు అందుకున్నారు ఆయన.

### భద్రాచలం తరహాలో అమెరికాలో రామాలయం

అమెరికాలోని అట్లాంటా సమీపంలోని కమింగ్ వద్ద భద్రాచలం సీతారామ చంద్ర స్వామి దేవస్థానం తరహాలో రామాలయ నిర్మాణం చేపట్టినట్లు అక్కడ ముఖ్య అర్చకుడిగా వ్యవహరిస్తున్న పద్మనాభ చార్యులు వెల్లడించారు . ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు, దాతల సహకారంతో 33 ఎకరాల్లో రూ 300 ల కోట్లతో ఆలయ పనులు చేపట్టి-నట్లు వివరించారు.

### హైదరాబాద్ లో ఏఐ సిటీ 200 ఎకరాలు --- మంత్రి శ్రీధర్ బాబు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో సాఫ్ట్ వేర్ రూపురేఖలు సమూలంగా మారాయని, భవిష్యత్తులో ఈ రంగంలో అపారమైన అవకాశాలు ఉంటాయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రస్తుతం దేశంలో సాఫ్ట్ వేర్ రంగంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ ను మొదటి ర్యాంకుకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని వివ-రించారు. సైబర్ టవర్స్ లో పీ ఎన్ ఆర్ గ్లోబల్ డెలివరీ సెంటర్ టెక్ హబ్ ను మంత్రి ప్రారంభించారు. జులై లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై సదస్సు నిర్వహిస్తామని, ఏఐ సిటీ కోసం 200 ఎకరాలు కేటాయించామని ప్రక-టించారు. ఈ రంగంలో విస్తృత పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని చెప్పారు. సాఫ్ట్ వేర్ పరిశ్రమను రాష్ట్రమంతా విస్తరింపజేసేందుకు ఐటీ సంస్థలు సహకరించాలన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి పరి-శ్రమ అవసరాలు తీరుస్తామన్నారు.

### ఏపీలో బదిలీ వేటు పడిన కలెక్టర్లు ... ఎస్పీల స్థానంలో నియామకాలు చేపట్టిన

ఈసీ ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యంతో పాటు అధికార వైకాపాకు అనుకూలంగా వ్యవహరిస్తోన్న అంశంపై కొందరు జిలా ఎస్పీలు, కలెక్టర్లపై ఇటీవల ఈసీ బదిలీ వేటు వేసింది. ముగ్గురు ఐఏఎస్ లతో పాటు ఆరుగురు ఐపీఎస్ లను బదిలీ చేసింది. వీరిలో ప్రకాశం ఎస్పీ పరమేశ్వర రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి, చిత్తూరు ఎస్ పి జాషువా, అనంతరం ఎస్పీ అన్బురాజన్, నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి, గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు ఉన్నారు. కొత్తగా నియమితులైన అధికారులు ఛార్జ్ తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

### తోటి ఖైదీలకు దూరంగా ---తిహార్ జైల్లో కేజ్రీవాల్ దినచర్య

ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తిహాద్ జైల్లో ఓ చిన్న గదిలో విచారణ ఖైదీ గా ఉన్న విషయం తెలిసిందే . జైలు no 2 లో ఉన్న ఆయన ... ధ్యానం , యోగాతో పాటు పుస్తకాలు చదువు కుంటున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. రోజులో రెండు సార్లు ధ్యానం, యోగ, చేస్తున్న కేజ్రీవాల్ ఎక్కువ సమయం పుస్తకాలతోనే గడుపుతున్నట్లు తెలిపాయి.

టీవీ ఉన్నప్పటికీ ఉదయం, సాయత్రం గంటన్నరపాటు ఆయన యోగా, ధ్యానం చేస్తున్నారు . రామాయణం, భగవద్గీత, జర్నలిస్టు నీరజా చౌదరీ రాసిన 'హౌ ప్రైమ్ మినిస్టర్స్ డిసైడ్ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పుస్తకాలు చదువుతూ సెల్ లో ఉన్న చైర్ పై కూర్చుని ఏదో రాసుకుంటున్నారు. గదిలో ఉన్న టీవీ లో 20 చానళ్లు వీక్షించే వీలుంది. కానీ దాన్ని చూసేందుకు ఆయన అంతగా ఇష్టపడడం లేదు అని జైలు వర్గాలు

వెల్లడించాయి. జైలుకు వెళ్లిన మొదటి రోజు నీరసంగా కనిపించిన కేజ్రీవాల్ కు మరుసటి రోజు చక్కెర స్థాయి సాధారణ స్థితికి వచ్చినట్లు తెలిసింది.

తోటి ఖైదీలకు దూరంగా, జైలు నిబంధనల ప్రకారం, అందరి ఖైదీల మాదిరిగానే తన సెల్ ను శుభ్రం చేసుకునేందుకు గాను ఒక చీపురు, బకెట్, చిన్న క్లాత్ అందిచ్చాం. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఒక టేబుల్, చైర్, ఎలక్ట్రికల్ కెటిల్ కూడా అందుబాటులో ఉంచాం. ఫ్లో లో అమర్చిన రెండు సీసీ కెమెరాలతో ఆయన్ను జైలు అధికారులు 24 గంటలు పర్యవేక్షిస్తున్నారు. సెల్ బయట ఉన్న లాబీలో నడిచేందుకు వెసులుబాటు ఉంది అని జైలు అధికారులు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల వల్ల తోటి ఖైదీలతో ఆయన్ను కలిసేందుకు అనుమతించటల్లేదు అని సమాచారం. వార్డు బయట సీ ఆర్ పీ ఎఫ్, తమిళ్ నాడు స్పెషల్ పోలీసులతో కూడిన క్విక్ రియాక్షన్ టీమ్ నిరంతరం పర్యవేక్షిస్తుంది. తన న్యాయవాదిని కలిసేందుకు వెళ్లే సమయంలో ఈ బృందం కేజ్రీవాల్ కు తోడుగా ఉంటుంది.

### సిబిఐ విచారణకు అనుమతి -- రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించిన కవిత

భారాస ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. మద్యం కేసులో సీబీఐ విచారణకు అనుమతి వాదాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేయగా, కవిత తరపు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఆమెను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరగా, కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరింది. ఈ నెల 10 విచారణను చేపట్టనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు .

### భారత ఎన్నికల్లో జోక్యానికి చైనా యత్నాలు --- మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన

భారత్ లో సార్వత్రిక ఎన్నికల వేళ మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉందని, భారత్ సహా అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికల ప్రక్రియలో కూడా జోక్యం చేసుకునేందుకు ప్లాన్ చేస్తోందని, ఇందుకోసం కృత్రిమ మెదడు అస్త్రంగా చేసుకుందంటూ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తెలిపింది. దాదాపు 64 దేశాల్లో ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వాలు కొలువుదీరనున్న నేపథ్యంలో ఈ హెచ్చరికలు చేసింది మైక్రోసాఫ్ట్ థ్రెడ్ ఇంటెలిజెన్స్. కెనడా లో జరిగిన సమాఖ్య ఎన్నికల్లో, 2021 నాటి సార్వత్రిక ఎన్నికల్లో జోక్యానికి భారత్, పాకిస్తాన్ ప్రయత్నిన్చాయని ఆ దేశ గూఢచారి సంస్థ ఆరోపించింది.

### మీ నిజాయితీ మీరు నిరూపించుకోండి

భానుడి భగ భగలు దేశ పరిస్థితులు ఇలా ఉన్న తరుణంలో మీ నిజాయితీని నిరుపించుకోండి. అలాగే మీ ఓటును వేయడంలో మీరు అత్యంత జాగరూకత వహించాలి. ఎవరి దగ్గరా ఎటువంటి బహుమతులూ ఆశించకుండా, ఎవరైనా మీకు ఇస్తామని వచ్చినా , వారికి దేశ అభివృద్ధి గురించి చెప్పి పంపెయ్యండి. ముందుగా మీరు సన్మార్గాన్ని ఎంచుకుని, అందరికీ ఆదర్శం కండి. మీ ఓటును సద్వినియోగం చేసుకోండి.

క్రోధి నామ సంవత్సరంలో ప్రజలంతా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని మీ చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది .

సర్వేజనా సుఖినోభవంతు



తీగవరపు శాంతి

# బ్రహ్మఖండం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలో స్కాంద పురాణం ఒకటి. ఎనభైఎనిమిది వేల ఒక వంద శ్లోకములతో కూడిన ఈ పురాణం పురాణాలలోకెల్లా అతి పెద్దది.
ఈ పురాణం మహేశ్వర, వైష్ణవ, బ్రహ్మ, కాశీ, అవంత్య, నగర మరియు ప్రభాస అనే ఏడు (7) ఖండాలుగా విభజింపబడింది. అందులో మూడవ భాగమైన 'బ్రహ్మ ఖండం' మూడు ఉపఖండాలుగా విభజింపబడింది.
ఇదివరలో మన చైతన్యం సంకల్పబలం పత్రికా పాఠకులకు 'కాశీ ఖండం' అందించిన ప్రముఖ రచయిత శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ గారు ఇప్పుడు 'బ్రహ్మఖండం' సమర్పిస్తున్నారు.
పాఠకులు ఈ పురాణ పఠన సదవకాశాన్ని వినియోగించుకుని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.

-ఎడిటర్

8.వ. అధ్యాయం

వేతాల తీర్థ ప్రశంస.

"మహర్షీ! చక్రతీర్థానికి దక్షిణ భాగంలో వేతాల తీర్థం ఉందని చెప్పారు. ఆతీర్థ విశేషాలు పూర్తిగా చెప్పండి" అని మహర్షులు ప్రార్థించగా సూతుడు ఈ విధంగా చెప్పడం ప్రారంభించారు.

పూర్వం "గాలవుడు" అను మహర్షి ఉన్నాడు.ఆయనకు రూపవతి, గుణవతి అయిన" కాంతిమతి"అను కుమార్తె ఉంది.ఆమె ప్రతిరోజు తండ్రి పూజ చేసుకోవడానికి పూలు కోసుకు

వచ్చేది. ఒకరోజున ఆమె పుష్పాలు, సమిధలు తీసుకు రావడానికి అరణ్యానికి వెళ్ళింది.

సుకంఠుని కుమారులైన "సుదర్శన, సుకర్ణ" అను వారు ఆకాశంలో విమానంలో వెడుతూ కాంతమతిని చూసారు. ఆమె సౌందర్యానికి ముగ్ధులై కిందకు దిగారు. సుదర్శనుడు కాంతిమతి దగ్గరకు వెళ్ళి, "నేను విద్యాధర పతి కుమారుడను. నా పేరు సుదర్శనుడు. నన్ను భర్తగా స్వీకరించి సకల భోగాలు అనుభవించు" అని వేడుకున్నాడు. "ఓ సుదర్శనా! నేను గాలవ మహర్షి కూమార్తెను. మా తండ్రిగారికి పూలు, సమిధలు తీసుకు రావడానికి ఇక్కడకు వచ్చాను. ఇప్పటికే ఆలశ్యం అయింది. నీకు నేను ఇష్టమయితే మా తండ్రిగారిని అడుగు" అని కాంతిమతి విద్యాధరునకు చెప్పి, ఇంటికి బయలు దేరుతోంది. విద్యాధరుడు కాంతిమతి జుట్టు పట్టుకొన్నాడు . కాంతిమతి " రక్షించండి, రక్షించండి "అని పెద్దగా అరిచింది. ఆమె అరుపులు విని ఆశ్రమవాసులు,గాలవుని తీసుకొని వచ్చారు. గాలవుడు విద్యాధరుని చూసి "నీవు ఇటువంటి దుష్టమైన పని చేసావు కనుక నీవు మనుష్య జన్మ ఎత్తుతావు. తరువాత వేతాల స్వరూపాన్ని( రాక్షస) పొందుతావు.రక్తమాంసాలు తింటావు. సుకర్ణుడు కూడా మానవ జన్మ ఎత్తుతాడు. "కౌతుకుడు" అను విద్యాధరుని కలుసుకున్నాక సుకర్ణుడు శాపవిముక్తుడవుతాడు. నీవుమాత్రం వేతాల జన్మలో చాల కాలం తిరుగుతావు" అని శపించి గాలవుడు కాంతిమతిని తీసుకొని ఆశ్రమానికి వెళ్ళిపోయాడు.

సుదర్శన, సుకర్ణకులు "ఏంచేయాలి?" అని ఆలోచించి, చివరకు "గోవిందస్వామి" అను బ్రాహ్మణునికి కుమారులుగా జన్మించాలని నిర్ణయించుకున్నారు. సుకర్ణుడు అశోకదత్తుడు అనుపేరుతోను, సుదర్శనుడు విజయుడుగాను జన్మించారు. ఒకసారి యమునానదీ తీరంలో కరువు ఏర్పడింది. గోవిందుడు భార్యాబిడ్డలను తీసుకొని కాశీ నగరానికి బయలు దేరాడు. వారు ప్రయాగ చేరేసరికి, కపాలమాలధరించిన యతిని చూసారు. గోవిందస్వామి ఆయతికి నమస్కరించాడు. "ఓ బ్రాహ్మణోత్తమా! నీ పెద్ద కుమారుడైన విజయదత్తునితో నీకు వియోగం కలుగుతుంది. "అని ఆయతి చెప్పాడు. గోవిందుడు విచారంతో సాయంత్రం వరకు అక్కడ గడిపి, సంధ్యావందనాది కార్య క్రమాలు చేసుకొని, ఆ రాత్రి, ఒక పాడు పడిన దేవాలయంలో పడుకున్నారు. విజయదత్తునికి ఒక రాత్రివేళ చలిజ్వరం ప్రారంభమయింది. "ఎక్కడైనా నిప్పు తీసుకు వచ్చి మంట వేయమని" విజయదత్తుడు తండ్రిని అడిగాడు. ఎంత ప్రయత్నించినా అగ్ని దొరకలేదు. దూరంగా శ్మశానంలో మంటలు కనబడుతున్నాయి. ఆ నిప్పు తీసుకు వచ్చి, మంట వేసి, చలిబాధ పోగొట్టమని విజయదత్తుడు అడిగాడు. గోవిందుడు శ్మశానం వైపు బయలు దేరాడు. వెనకాలే విజయుడు బయలుదేరాడు. అక్కడ ఒక శవం కాలుతోంది. విజయుడు అక్కడకు వెళ్ళి, కర్రతీసుకొని, కపాలం మీద కొట్టాడు. అక్కడ ఉన్న రక్తం విజయుడు ముఖం మీద పడింది.విజయుడు ఆ రక్తాన్ని నాలుకతో చప్పరించాడు. వెంటనే అతడు వేతాలుడు అయ్యాడు. తండ్రిని సంహరించడానికి ముందుకు వచ్చాడు. ఆ రాక్షసుడికి "సాహసం చేయక" అని ఒక మాట ఆకాశంనుండి వినబడింది. ఆ మాట విని రాక్షసుడు వెనక్కి వచ్చి, మిగిలిన రాక్షసులతో కలిసి పోయాడు. కపాలాన్ని పగల కొట్టి రాక్షసుడు అయ్యాడు కనుక అతనికి "కపాలస్ఫోటుడు" అని పేరు పెట్టారు.క్రమంగా ఇతడు "నరాస్థి భూషణుడు" అను రాజు దగ్గర సేనాపతిగా చేరాడు. నరాస్థిభూషణుడు గంధర్వునితోచేసిన యుద్ధంలో మరణించాడు. కపాలస్ఫోటుడు రాక్షసులకు రాజు అయ్యాడు.

స్కాందపురాణంలోని బ్రహ్మ ఖండంలోని సేతుమహాత్మ్యంలో "వేతాల తీర్థం" అను ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.

# పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు



డా॥కె.రామానందం

## ప్రథమ జ్యోతిర్లింగం - శ్రీ సోమనాథ లింగం

సౌరాష్ట్రదేశే విశదేతి రమ్యే జ్యోతిర్మయం చంద్రకళా వతంసమ్
భక్తి ప్రదానాయ కృపావ తీర్ణం
తం సోమనాథం శరణం ప్రపద్యే॥

భావం:సౌరాష్ట్ర దేశంలో భూతలం మీద జీవుల్ని వృద్ధి చేయడానికి, భక్తిని పెంచడానికి అవతరించిన చంద్రకళాధరుడు, జ్యోతిర్మయుడు అయిన సోమనాథేశ్వరుణ్ణి శరణు వేడుకొనుచున్నాను.

మనదేశంలో పన్నెండు (ద్వాదశ) జ్యోతిర్లింగాలలో మొదటిదిగా పేర్కొనే జ్యోతిర్లింగంపై నిర్మించిన దేవాలయమే సోమనాథ దేవాలయం. శ్రీ సోమనాథేశ్వర జ్యోతిర్లింగ క్షేత్రము. ఆ క్షేత్రం కృతయుగం నుండి అలరారుతున్నట్లు పురాణ కథనం. త్రేతా యుగంలో రావణుడు ఇచ్చట తపస్సు చేసి పరమేశ్వరునికి తన పది తలలను సమర్పించాడు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణ భగవానుడు ఈ జ్యోతిర్లింగాన్ని అర్చించాడు. శ్రీ సోమనాథ క్షేత్రమునకు ప్రభాసతీర్థం, ఆర్కతీర్థం అనే పేర్లు గలవు. ఈ క్షేత్ర ప్రాముఖ్యత మత్స్య, కూర్మ, వామన, గరుడ, శివ పురాణాలలో ప్రస్తావించబడ్డాయి. క్రీ.శ ఒకటవ శతాబ్దంలో



ఈ ఆలయం కట్టబడినట్లు చారిత్రక ఆధారాల వల్ల తెలుస్తుంది. అనంతరం వల్లభీపురం మహేశ్వర రాజులు ఈ దేవాలయాన్ని పునరుద్ధించారు. క్రీ.శ 800 సం॥లో గర్భాలయాన్ని కదిలించకుండా ఎర్రరాయితో మిగతా దేవాలయ భాగమంతా పునర్నిర్మించబడిరది. రాజ పుత్రులు, చాళుక్యులు, ప్రతీహారులు ఈ స్వామిని తమ ఆరాధ్య దైవముగా



కొలుచుకొని అనేక మాన్యాలను సమర్పించుకున్నారు. ఈ దేవాలయాన్ని విదేశీ మహమ్మదీయ రాజులు అనేక పర్యాయములు ధ్వంసం చేసినా పునర్నిర్మితమవుతూ వచ్చింది. ఈ పవిత్ర ఆలయం భారతీయుల ఆత్మవిశ్వాసానికి, వారికి దేశ భవిత పట్ల ఉన్న విశ్వాసానికి శాశ్వత చిహ్నంగా పరిగణింపబడిరది. గజినీ మహమ్మద్ వెంట వచ్చిన రచయిత, ఆల్‌బేరూనీ ఈ దేవాలయ పవిత్రతను కొనియాడుతూ మహమ్మదీయులకు మక్కా ఎంత పవిత్రమైందో, భారతీయులకు సోమనాథ్ ఆలయం అంత పవిత్రమైందని ప్రశంసించాడు.

పూర్వం కృతయుగంలో ఈ దేవాలయం బంగారంతో నిర్మితమై ఉండేదని, త్రేతాయుగంలో రావణుడు ఈ దేవాలయాన్ని వెండితో నిర్మించాడని అంటారు. ద్వాపరయుగంలో ఈ ఆలయాన్ని చెక్కతో నిర్మించారని అంటారు. ఈ దేవాలయం కలియుగంలో ఎన్నిసార్లు ధ్వంసం చేయబడిరదో, ఎన్ని మార్లు సంపదను దోచుకోబడిరదో, అన్నిసార్లు మరల మరల నిర్మితమై భారత జాతీయ చైతన్యానికి, పట్టుదలకు ప్రతీకగా నిలబడిరది. చివరిసారిగా 1950 మే 10వ తేదీ నుండి 1951 మే 11వ వరకు సోమనాథ జ్యోతిర్లింగం మందిరం పునఃనిర్మితమై అప్పటి మన రాష్ట్రపతి శ్రీ డా॥ రాజేంద్రప్రసాద్ గారి చేతుల మీదుగా శివలింగ ప్రతిష్ఠాపన చేయబడిరది.

పురాణాలలో ప్రభాసఖండం పేరుతో ఈ పవిత్ర క్షేత్రం గురించి విస్తారంగా పేర్కొనబడిరది. సృష్టి ప్రారంభానికి ముందే ఇది శివుని నివాసమని ప్రభాస ఖండంలో ఉదాహరింపబడిరది. దీని ప్రకారం ఇప్పటికి ఆరుగురు బ్రహ్మలు గడిచారు. ఇప్పుడున్నది ఏడవ బ్రహ్మ అయిన శతానందుడు కాలంలోనిది. ఇక్కడ శివుని పేరు సోమనాథుడు. గడిచిన ఆరుగురు బ్రహ్మల కాలంలో ఇక్కడి శివుడికి మృత్యుంజయుడు, కాలాగ్నిరుద్రుడు, అమృతేశుడు, అనామయుడు,కృతివాసుడు,భైరవనాధుడు అని పేర్లు ఉన్నాయి.

సోమనాథ జ్యోతిర్లింగానికి సంబంధించిన విశేషాలను స్కాంద పురాణంలో వివరింపబడిరది.


స్థల పురాణం: బ్రహ్మ మానస పుత్రుడైన దక్ష ప్రజాపతికి అశ్వని నుంచి భరణి మొదలుగా గల 27 మంది కుమార్తెలు ఉండేవారు. ఎంతో సౌందర్యరాసులైన 27మంది కుమార్తెలను, అందరిలో అందగాడైన చంద్రునికి ఇచ్చి పెళ్లి చేశారు. చంద్రుడు అందరినీ ప్రేమ అనురాగాలతో చూస్తున్నప్పటికీ రోహిణి పట్ల ఎక్కువ ప్రేమ చూపడం



మిగతా వారికి కంటగింపుగా తయారయింది. ఈ విషయాన్ని తమ తండ్రి దగ్గర మొరపెట్టుకున్నారు. దక్షుడు చంద్రుని మందలించి అందరు భార్యలను సమానంగా చూసుకోవాలని హితవు పలికాడు. అయినప్పటికీ చంద్రునిలో మార్పు రాలేదు. ఎప్పటికీ అతనిలో మార్పు రాకపోవడంతో మరల తండ్రి దగ్గర ఫిర్యాదు చేశారు. అల్లుడిలో మార్పు రాకపోవడం వల్ల ఆగ్రహోదగ్రుడైన దక్షుడు చంద్రుడిని ‘‘క్షయ వ్యాధితో పీడిరపబడతావు’’ అని శపించాడు.

దక్షుని శాపంతో చంద్రుడు రోజు రోజుకి క్షీణించసాగాడు. ఒక్కసారిగా ప్రపంచం కళాహీనమైంది. ఎందుకంటే చంద్రకాంతులతోనే ఓషదులు వీర్యవంతమవుతాయి. ఔషధాలలో ఒక్కటైన సోమపానం వల్ల దేవతలు శక్తివంతులవుతారు. దేవతలు శక్తివంతులైతేనే సకల సృష్టి, సకల లోకాలు సస్యశ్యామలమవుతాయి. ఆ ఉపద్రవం నుంచి బయటపడేందుకై దేవతలు చంద్రుణ్ణి కూడా తమ వెంట తీసుకెళ్లి బ్రహ్మ ముందు మొరపెట్టుకున్నారు. అప్పుడు చతుర్ముఖుడు ‘‘చంద్రా! సౌరాష్ట్రంలోని ప్రభాస తీర్థానికి వెళ్ళి అక్కడ మృత్యుంజయ మంత్రాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జపించు, ఫలితంగా నీ వ్యాధి నయమవుతుంది’’ అని మంత్రోపదేశం చేశాడు.

బ్రహ్మ ఆనతి ప్రకారం చంద్రుడు ప్రభాసతీర్థానికి చేరుకొని, ఓ పర్ణశాలను నిర్మించుకుని తపోదీక్షను ప్రారంభించాడు. చంద్రుని తపోదీక్షకు ప్రసన్నుడైన శివపరమాత్మ అతని ముందు ప్రత్యక్షమై




''చంద్రా! మీ మామ దక్షుడు నవబ్రహ్మలలో ఒకడు. అతడిచ్చిన శాపాన్ని తొలగించడం అంత సులభం కాదు. అయితే నీ కోరిక నెరవేర్చక తప్పదు. అందుకే ఉభయతారకంగా ఓ వరం` కృష్ణపక్షంలో నీ కళలు తగ్గినప్పటికి శుక్లపక్షంలో వృద్ధి చెందుతాయి'' అని వరమిచ్చాడు. అలా చంద్రుడు క్షయ వ్యాధి నుంచి విముక్తుడయ్యాడు. అతనికి గతంలోని తేజస్సు, వర్చస్సులు తిరిగి సంక్రమించాయి. చంద్రుడు తన అమృత కిరణాలతో దేవతలకు, ఓషధులకు, సకల జీవరాసులకు తుష్టిని, పుష్టిని కలిగించాడు. అప్పుడు ముప్పైమూడు కోట్లమంది దేవతలు పరమశివునికి ప్రణమిల్లి చంద్రుని అనుగ్రహించిన ఈ పుణ్యస్థలిలో కొలువై, భక్తాభీష్టప్రదాయుడవై విరాజల్లవలసిందిగా ప్రార్థించారు. వారి కోరికను మన్నించిన స్వామి సోమనాథునిగా వెలసి దీర్ఘకాల పీడత వ్యాధులను నశింపజేస్తూ జ్యోతిర్లింగ స్వరూపంతో వెలుగులీనుతున్నారు. కృతజ్ఞతాబద్ధుడైన చంద్రుడు బంగారంతో మిలమిలలాడే ఓ సుందరమైన ఆలయాన్ని నిర్మించాడు.

అంతర్వాహిని అయిన సరస్వతీ దేవి ఈ ప్రభాస తీర్థం వద్దనే సముద్రంలో సంగమిస్తుంది. ఇక్కడే గంగ, యమున, సరస్వతులు కూడా సంగమిస్తాయి. ఋగ్వేదం (ఖల) లోని ఒక సూక్తి ''ఓ చంద్రుడా! ఎక్కడ గంగ, యమున, ప్రాచీన సరస్వతి కలుస్తాయో, ఎక్కడ సోమనాథుడు కొలువై ఉన్నాడో అక్కడ నాకు అమరత్వం ప్రసాదించు, ఇంద్రుడు పై అమృతం వర్షించు'' అంటుంది.

నూతనముగా నిర్మింపబడిన ఆలయమందు విరాజిల్లుతున్న సోమనాథ లింగం దర్శించటానికే తప్ప భక్తులకు తాకటానికి అవకాశం లేదు. పశ్చిమ సముద్ర తీరాన రామేశ్వరంలాగా ఉన్న జ్యోతిర్లింగం ఇది. ఈ ఆలయవాస్తు నిర్మాణం త్రయంబకేశ్వరాలయాన్ని గుర్తుకు తెస్తుంది. ఈ నూతన ఆలయాన్ని 'మహా మేరు' అని కూడా పిలుస్తారు. ఆలయంలోనే మహిషాసుర మర్దిని, సూర్య భగవానుడు, బ్రహ్మ విష్ణు మహేశ్వర మూర్తులను దర్శించుకొనవచ్చును. దేవాలయం రెండవ మూడవ అంతస్థులలో ప్రాచీన సోమనాథ వైభవాన్ని వెల్లడిరచే చిత్రాలున్నాయి.

అటు సముద్రం ఇటు సుందర సోమనాథ ఆలయం ఉండడంవల్ల సముద్ర తీరమందు విహరిస్తూ, వీటిని వీక్షిస్తూ సందర్శకులు ఒక దివ్యానుభూతి చెందుతారు. నూతన మందిర ప్రాంగణంలో ఎంతసేపు గడిపినా కాలం నడుస్తున్నట్లు అనిపించదు. ఈ పవిత్ర

పుణ్యక్షేత్రంలో భక్తులు పరవశించి, ప్రాపంచికవిషయాలను మరిచిపోయే ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరిస్తూ ఉంటుంది. ఈ దేవాలయం ఎంతో సుందరంగా ప్రాచీన, ఆధునిక శిల్పకళారీతులకు నిలయంగా భాసిస్తుంది. సముద్ర అలలు ఆలయ దక్షిణ ప్రాకారం గోడకు తగులుతూ ఉంటాయి. గర్భాలయం పైన పొడవైన, ఎత్తైన గోపురంతో దర్శనమిస్తుంది. ఆలయంలోనికి ప్రవేశించే ద్వారం వద్ద స్వాగత తోరణం అద్భుతమైన, సూక్ష్మమైన నైపుణ్యంతో భక్తులకు కన్నుల పండువగా కనిపిస్తుంది. 150 అడుగులు ఎత్తైన ఆలయానికి కేవలం శిఖరమే 10 టన్నుల బరువుతో ఉంటుంది. దానిపై ధ్వజస్తంభం మరో 27 అడుగులు ఎత్తు ఉంటుంది. ఈ దేవాలయాన్ని అక్కడి జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడం, ఏకాగ్రతతో, చిత్తశుద్ధితో పరమేశ్వరుని ఆరాధించడమంటే ఎంతో పుణ్యాన్ని ఆర్జించుకోవడమే. ఇక్కడి జ్యోతిర్లింగం అన్ని జ్యోతిర్లింగాలలో పెద్దది. ఇక్కడ ఉదయం 7 గం॥లకు, మధ్యాహ్నం 12 గం॥లకు, రాత్రి 7 గం॥లకు జరిగే హారతి, పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తాయి.

నూతన శివాలయానికి దగ్గరగా ప్రాచీన శివాలయం ఒకటి ఉన్నది. ఇది 18వ శతాబ్దంలో ఇండోర్ మహారాణి అహల్యాబ్యాయ్ నిర్మించింది. దేవాలయ సందర్శకులు ఈ శివాలయంలోనే అభిషేకం జరుపుకుంటారు. ఇచ్చటనే ఉ.5:30 నుంచి రాత్రి 9:30 గం॥ల వరకు అభిషేకాలు జరుగుతూనే ఉంటాయి. పూజరులే అభిషేకానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తారు. ఇక్కడి శివలింగం ఎత్తైనది మరియు పానపట్టం విశాలమైనది. గర్భగుడిలో పార్వతి దేవి, వినాయకుని మూర్తులు తిలకించవచ్చు. ఈ ఆలయం రెండు అంతస్థులుగా దర్శనమిస్తుంది. ఈ ఆలయం క్రింది భాగంలో శ్రీ సోమనాథస్వామి లింగరూపంలో కొలువుదీరి ఉండగా పై అంతస్థులో కాశీ విశ్వనాథుడు కొలువుదీరి ఉన్నాడు.

నూతన ఆలయంలో పూజలందుకుంటున్న స్వామిని దర్శించి పూజించిన వారికి, వారి కోరికలు నెరవేరుతాయి. వారి భయంకర వ్యాధులు పటాపంచలవుతాయి. దారిద్యం, దుఃఖం అంతమవుతాయి. భార్యాభర్తల మధ్య అన్యోన్యత సమకూరునని శివపురాణం పేర్కొంది. సోమనాథ క్షేత్రాన్ని దర్శించి అక్కడి జ్యోతిర్లింగాన్ని పూజించడం జీవితంలో లభించే ఒక మహాద్భాగ్యం. ఈ క్షేత్ర ప్రాశస్త్యాన్ని గురించి చదివి తెలుసుకొని, సోమనాథుని మనసా వాచా ప్రార్థిస్తే పుణ్యం ప్రాప్తిస్తుంది.

సోమనాథ్ ప్రస్తుత గుజరాత్ రాష్ట్రంలోని సౌరాష్ట్ర ప్రాంతంలో ఉంది. సోమనాథ్ సమీప రైల్వేస్టేషన్ వీరవల్ రైల్వేస్టేషన్. గుజరాత్ లోని అహమదాబాద్, రాజకోట తదితర ముఖ్య పట్టణాల నుంచి వీరవల్‌కు బస్సులు ఉన్నాయి. అహమదాబాద్ నుంచి సోమనాథ్ 416 కిమీ॥ రాజకోట్ నుండి 200 కిమీ॥ హైదరాబాద్ నుండి రాజకోట్‌కు రైలు మార్గం ఉంది. వీరవల్ నుండి సోమనాథ్‌కు 6 కిమీ దూరం. వీరవల్ నుండి సోమనాథ్ చేరుటకు బస్సులు, ఆటోలు, టాంగాలు నడుపుచున్నారు. సోమనాథ్‌లో ఉండటానికి దేవాలయ సత్రములు, ప్రైవేటు ధర్మశాలలు, కొన్ని హోటల్స్ ఉన్నాయి. భోజనశాలలు చాలా ఉన్నాయి. సోమనాథ్ పరిసర ప్రాంతాలలో అనేక చూడదగ్గ దర్శనీయ స్థలాలు ఉన్నాయి. యాత్రికులు ఆటోలలో వెళ్లి

సుమారు మూడు గంటల వ్యవధిలో అన్నింటిని చూచి తిరిగి రావచ్చును. సోమనాథ్ క్షేత్రం సముద్ర తీరంలో ఉండడం వల్ల ఇక్కడ ఎండాకాలంలో ఎండలు కాని, చలికాలంలో చలికాని ఎక్కువగా ఉండవు. అయితే గాలిలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల ఎండాకాలంలో బాగా చెమట పడుతుంది.

వృషభ రాశి వారికి పూజనీయమైన జ్యోతిర్లింగం సోమనాథ్ జ్యోతిర్లింగం. ఈ రాశి శుక్రునికి స్వగృహం, చంద్రునికి ఉచ్చరాశి. ఈ రాశి వారు శనిదోష శాంతికి సోమనాథ దేవాలయ దర్శనం ఉత్తమం మరియు అక్కడ రుద్రాభిషేకం చేయించుకుంటే మంచి ఫలితాలు పొందగలరు. "సౌరాష్ట్ర దేశే విశదేతి రమ్యే````` తం సోమనాథం శరణం ప్రపద్యే" అనే శ్లోకాన్ని రోజూ పఠించడం శుభప్రదం.

దర్శనీయ స్థలాలు: 1.దిగ్విజయ ద్వారం: సోమనాథ దేవాలయ ముఖద్వారాన్ని దిగ్విజయ ద్వారం అంటారు. ఇక్కడ ఈ ఆలయ పునర్నిర్మాణానికి ముఖ్య కారకుడైన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి విగ్రహం ఉంది.

2.త్రివేణి సంగమం: సరస్వతి, కపిల, హిరణ్య నదుల కలయికయే ఈ త్రివేణి సంగమం. ఈ త్రివేణి సంగమంలోనే చంద్రుడు స్నానం చేసి తపస్సు ప్రారంభించాడట. ఈ సంగమంలో స్నానం చేయడం వల్ల భయంకరమైన వ్యాధులు కూడా నయమవుతాయన్న నమ్మకం భక్తులలో ఉంది. ఇక్కడ పరశురాముడు ధ్యానం చేసిన పవిత్ర స్థలం కూడా ఉంది.

3.బాలుకానాథ్: సోమనాథ్ సమీపంలోని బాలుకానాథ్ గ్రామం ఉంది. ఇది వీరవల్ ` సోమనాథ్ మధ్య ఉన్నది. బాలుకానాథ్ శ్రీకృష్ణ పరమాత్మ నిర్యాణం చెందిన ప్రదేశంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ ఒక చెట్టు క్రింద శ్రీకృష్ణుడు విశ్రాంతి తీసుకుంటుండగా జరుడనే ఒక ఆటవికుడు వేసిన బాణం ఆయన అరికాలలో గుచ్చుకుని, ఆయన పరమపదించారట. ఈ స్థలంలో ఒక మందిరం ఉంది. ఇందులో శ్రీకృష్ణుని విగ్రహం, కృష్ణుడి పై బాణం సంధించిన ఆటవికుని విగ్రహం కూడా చూడవచ్చును. శ్రీకృష్ణుని పాదాన్ని జింక కన్నుగా భ్రమించి, ఆటవికుడు బాణం వేసాడట. బాణం సంధించిన ప్రదేశం శ్రీకృష్ణుడున్న స్థలానికి దాదాపు 3 కి.మీ దూరంలో ఉంది. ఆటవికుడు తన తప్పిదాన్ని గుర్తించి క్షమించమని కోరుతూ మోకరిల్లిన భంగిమలో ఆ ఆటవికునికి విగ్రహం, శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహానికి ఎదురుగా ఉంది. శ్రీకృష్ణుడు విశ్రాంతి తీసుకున్న చెట్టు ఇప్పటికీ అక్కడ చూడవచ్చును. ఒక కథనం ప్రకారం బాణం తగిలిన తరువాత శ్రీకృష్ణుడు బాలుకానాథ్ నుండి ప్రభాస తీర్థానికి అంటే సోమనాథలోని త్రివేణీ సంగమానికి వెళ్ళి అక్కడ కన్నుమూసాడట. ఆయనకు అర్జునుడు అక్కడే అంత్యక్రియలు నిర్వహించెనని అంటారు.

4.పాండవ గుహలు: ఇచ్చట పాండవులు తమ అజ్ఞాతవాస కాలంలో అచ్చటి గుహలలో ఉన్నారట. ఈ గుహలు చాలా చిన్నవి.

5.శారదా పీఠం: ఆది శంకరాచార్యుల వారు స్థాపించిన మఠం ఇక్కడే ఉన్నది. అందు శంకరాచార్య విగ్రహాన్ని తిలకించవచ్చును. ఇచ్చట ద్వాదశ లింగాల నమూనాలు చూడగలము.

6.మ్యూజియం: ప్రాచీన దేవాలయ అవశేషాలు, చారిత్రక వస్తువులను మ్యూజియంలో చూడవచ్చును.

**ఓం నమః శివాయ**

# వార్తా విశేషాలు

వి . హనుమంతరావుకు అండగా ఉంటాను ... సీఎం రేవంత్ రెడ్డి

వి.హెచ్. హనుమంతరావు ఇటీవల ఖమ్మం లోక్ సభ కెట్ ఆశించి, తనకు దక్కే అవకాశం లేదని తెలియ డంతో అలకబూనారు. కొద్దీ రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన, ఇటీవల మీడియా ముందు వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సీఎం ... పీసీసీ వర్కింగ్, ఎమ్మెల్సీ కుమార్ గౌడ్ తో మాట్లాడారు. బుజ్జగింపులు తరువాత హనుమంతరావును ప్రస్తుత రాజకీయ పరిణామాలపై నేతలు చర్చించారు. అన్ని విధాలా వీహెచ్. హనుమంతరావుకు అండగా ఉంటానని ముఖ్య మంత్రి హామీ ఇచ్చారు.




---


270 కోట్ల పనులు --- టెండర్లు లేకుండా! గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర సచివాలయానికి అవసరమైన ఐటీ సామాగ్రి కొనుగోలు చేయడంలో నిబంధనలు ఉల్లంఘించినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ప్రాధమికంగా గుర్తించి, రూ 270 కోట్లతో చేపట్టిన పనులను నామినేషన్ పైనే కట్టబెట్టారని నిర్ధారించింది. రూ. 5 లక్షల కంటే ఎక్కువ వ్యయంతో చేపట్టే పనులకు తప్పనిసరిగా టెండర్లు పిలవాలని జీవో no. 94 స్పష్టం చేస్తున్నా, ఆ నిబంధనను పాటించలేదని దర్యాప్తులో తేల్చింది.

---

భాజపా అభ్యర్థుల ప్రకటన --- తెదేపా అభ్యర్థుల స్పష్టత భాజపా అభ్యర్థుల ప్రకటనతో తెలుగుదేశం పార్టీ జాబితాపై స్పష్టత వచ్చింది. పొత్తులో భాగంలో జన సేన, భాజాపా అభ్యర్థులను దాదాపు ప్రకటించడంతో తెదేపా ఎక్కడెక్కడ పోటీ చేసేది తేలిపోయింది. తొలి జాబితాలో ప్రకటన మూడు స్థానాలను మిత్రపక్షాలకు సర్దుపాటు చేయడంతో పెండింగ్ లో ఉన్న 5 స్థానాలు కలిపి మొత్తం 8 మంది అసెంబ్లీ అభ్యర్థులను ఇంకా ప్రకటించాల్సి ఉంది.


---

ఫోన్ ట్యాపింగ్ : ఎంపీ లక్ష్మణ్ ఆ పార్టీ నేతలు అహంకారాన్ని వీడడం లేదని, అసెంబ్లీ ఎన్నికల్లో భారాసను ఓడించి శిక్ష విధించినా అలాగే ఉన్నారని భాజపా ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియంతృత్వాన్ని పాటించే వాళ్ళు నీడను కూడా నమ్మరన్నారు. కేసీఆర్ కూడా ఎవ్వరినీ నమ్మలేదని, అందుకే రాజకీయ, మీడియా ప్రముఖులపై ఫోన్ ట్యాపింగ్ చేయించారని ఆరోపించారు. కేంద్ర హోం శాఖ అనుమతి లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో హార్డ్ డిస్కులు, సమాచారాన్ని ధ్వంసం చేశారు. రెండో, మూడో ఫోన్ ట్యాపింగ్ లు జరిగితే జరగవచ్చని కేటీఆర్ అంటున్నారు. దీనికి మూల కారకులు కేసీఆర్, కేటీఆర్. సీఎం రేవంత్ రెడ్డి స్పందించి, దీనిపై సీబీఐ విచారణ చేయించాలి. మద్యం



కుంభ కోణంలో కవిత పాత్ర ఉంది. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకల్లో ఆ కుటుంబానికి ప్రమేయం ఉంది. తెలంగాణ సంపదను దోచుకున్న వారికి శిక్ష పడాలని ప్రజలు కోరుకుంటున్నారు. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కదలలేదు. సచివాలయానికి ఒక్కసారి కూడా వెళ్ళలేదు. గత ప్రభుత్వంలో ప్రతిపథకంలో స్కాములు చేశారు. కమీషన్లు తీసుకున్నారు. ప్రశ్నించే వారిని బెదిరింపులకు గురి చేశారు పలువురిపై కష సాధింపులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఈ కుంభకోణంలో కొంతమంది పోలీసు అధికారులు ఏ రకంగా అక్రమార్జనకు పాల్పడ్డారో ఒక్కొక్కటిగా బయట పడడంతో, కేసీఆర్ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నాయి. ఇది తీవ్రమైన నేరం అని లక్ష్మణ్ ఆరోపించారు .

మార్చి లోనే అధిక ఉష్ణోగ్రతలు దేశంలో మార్చి ఆఖరు వారంలోనే అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులు ఉన్నాయి. గతంలో అయితే, మహారాష్ట్ర, బీహార్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లోనే మార్చి నెలలో 40 డిగ్రీలు నమోదయ్యేవి. ప్రస్తుతం దేశమంతటా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఆ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిస్సా సహా 9 రాష్ట్రాల్లోనూ 40 డిగ్రీలు దాటుతున్నాయి. ఈ విషయాన్ని అమెరికా శాస్త్రవేత్త ల బృందం 'క్లైమేట్ సెంట్రల్ ' వెల్లడించింది. ఈ బృందం 1970 నుంచి ఇప్పటి వరకు భారత దేశం లో ఉష్ణోగ్రతల తీరు తెన్నుల్ని విశ్లేషించింది. దీని ప్రకారం ఉత్తర భారతం సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఉత్తరాదిలో శీతాకాలంలో అధిక ఉష్ణోగ్రతలు, జమ్మూ, కాశ్మీర్ లో 2, మిజోరాంలో 1 డిగ్రీల సగటు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. దేశంలోని 51 నగరాల్లో మార్చి లో వడగాల్పులు రావడం చాలా



అరుదు. ఉష్ణోగ్రతల్లో మార్పులు , వడగాల్పులకు వాతావరణ పరిస్థితులే కారణం. పట్టణాలు, నగరాలు పెరగడమే కాక, పారిశ్రామికీకరణ పెరగడం, కాలుష్య అధికం కావడం కూడా ఇందుకు కారణంగా చెప్పుచ్చు. ఇందుకు పచ్చదనం పెరగాలి. పరిశ్రమలు, వాహనాలు నుండి వచ్చే కాలుష్యం తగ్గించాలి. ఆ విధంగా వాతావరణం చల్లబరచడమే ఈ సమస్యకు పరిష్కారం.

కేసీఆర్ చేసిన పాపాలే ఆయనకు చుట్టుకున్నాయి -- మంత్రి కోమటిరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన పాపాలే ఆయనకు చుట్టుకున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. యాదగిరి గుట్ట పేరును యాదాద్రి గా మార్చడమే కేసీఆర్ చేసిన మొదటి తప్పు. అక్కడ అవినీతి జరిగింది. ఎన్నికల తరువాత విచారణ చేపడతాం. యాదాద్రి పేరును యాదగిరిగుట్ట గా మారుస్తాం. ఆయన చేసిన పాపాల వాళ్ళ కరువు వచ్చింది. వర్షం అంటే కాంగ్రెస్. కాంగ్రెస్ అంటే వర్షం. దేవుడిపేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి సర్వనాశనం చేశారు. కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించా-

రు. నల్గొండ జిల్లాను నాశనం చేశారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని అక్కడకు వస్తారు? అధికారులతో పాపపు పనులు చేయించారు. దీంతో వారిప్పుడు భయపడి నిద్రపోవడం లేదు. ఫోన్ ట్యాపింగ్ అనేది ఏ రాష్ట్రంలోనూ చూడలేదు. కేసీఆర్ ప్రతీదీ రాజకీయం చేశారు అని హైదరాబాద్ లో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.



శూన్యం నుంచి సునామీ సృషించారు కేసీఆర్ --- కేటీఆర్

శూన్యం నుంచి సునామీ సృష్టించి, అసాధ్యం అనుకున్న తెలంగాణా రాష్ట్రాన్నే సాధించిన ధీశాలి కేసీఆర్ అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అలాంటి వ్యక్తిని కొన్ని కప్పు దాట్లు, ద్రోహపు ఎత్తు గడలతో దెబ్బ తీయాలనుకునే వారికి తెలంగాణ ప్రజలే జవాబు చెబుతారన్నారు . ప్రజా ఆశీర్వాదంతో, మద్దత్తుతో 14 ఏళ్ళు పోరాడి తెలంగాణా సాధించారు. రాష్ట్ర దశ దిశను మార్చి కోట్లాదిమంది జీవితాల్లో వెలుగు నింపిన కేసీఆర్, భారాస ను ప్రజలే గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటారు. ఒక్కడుగా బయల్దేరి లక్షల మందితో సైన్యాన్ని తయారుచేశారని ... ఎన్నెన్నో అవమానాలు. కుట్రలు, కుతంత్రాలను ఛేదించారు అని కొనియాడారు. నిఖార్సైన కొత్తతరం నాయకత్వాన్ని తయారు చేస్తాం. పోరాట పంథాలో కదం తొక్కుదాం అని ఈ మేరకు కేటీఆర్ ట్విట్టర్లో పోస్ట్ చేశారు.

ఫోన్ ట్యాపింగ్ ట్యాపింగ్ పాపంలో కీలక వికెట్ టాస్క్ ఫోర్స్ మాజీ ఓఎస్డీ రాధాకిషన్ రావు అరెస్టు హైదరాబాద్ లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీజీపీగా, ఉద్యోగ విరమణ అనంతరం అక్కడే ఓఎస్డీగా సుదీర్ఘకాలం పనిచేసిన రాధాకిషన్ రావును పోలీసులు అరెస్టు చేశారు. బంజారాహిల్స్ ఠాణాకు వచ్చిన ఆయన్ని వెస్ట్ జోన్ డీసీపీ విజయకుమార్ నేతృత్వంలోని దర్యాప్తు బృందం రాత్రి వరకూ విచారించి, అనంతరం అరెస్టు చేసింది. రాధాకిషన్ రావును విచారిస్తున్న సమయంలో ఠాణా గేట్లు మూసేసి గోప్యత పాటించారు. స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) లో పనిచేసిన సమయంలో డీఎస్పీ(సస్పెండెడ్ ) దుగ్యాల ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఇచ్చిన సమాచారం ఆధారంగా క్షేత్ర స్థాయిలో రాధా కిషన్ రావు బృందం అనధికారిక ఆపరేషన్లు చేపట్టిందనే ఆరోపణలున్నాయి. ప్రణీత్ రావు వాంగ్మూలం ఆధారంగా ఇద్దరు అదనపు ఎస్పీ పాటు రాధా కిషన్ రావు, విశ్రాన్తా ఐజీ ప్రభాకరరావు, ఓ మీడియా సంస్థ నిర్వాహకుడు శ్రావణ్ రావు ఇళ్లల్లో కొద్దీ సోదాలు నిర్వహించి, అనంతరం ఇద్దరు అదనపు ఎస్పీలు భుజంగరావు ఎం తిరుపతన్నలను అరెస్టు చేశారు. మిగిలిన ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్లారు. వీరు ముగ్గురు విదేశాలకి వెళ్లినట్లు భావించిన పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ఆధారాల సేకరణ : రాధాకిషన్ రావు గురువారం ఉదయం అనూహ్యంగా పోలీసుల ఎదుటికి వచ్చారు. బోయినపల్లి లోని తన ఇంటినుంచి వచ్చి వెస్ట్ జోన్ డీసీపీ విజయకుమార్ ను కలిసి, ఫోన్ ట్యాపింగ్ అంశంలో ప్రణీత్ రావుకు రాధాకిషన్ రావు ఇచ్చిన ఆదేశాలు ... ఆయన నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా క్షేత్ర స్థాయిలో చేపట్టిన ఆపరేషన్ల గురించి పోలీసులు సుదీర్ఘంగా విచారించారు. ఎవరి సూచనల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేయాలనీ ఆదేశాలిచ్చారని, రాధాకిషన్ రావును ఆరా తీశారు. అంతేకాదు ఆ సమాచారంతో ఎక్కడెక్కడ ఆపరేషన్లు చేపట్టారు? హవాలా లావాదేవీల కార్యక్రమంలో నిర్వహించిన దాడుల్లో

ఏం జరిగింది? పలువురు వ్యాపారులను బెదిరించి, అక్రమంగా డబ్బు సంపాదించారని ఆరోపణలో వాస్తవమెంత? అలా అనేక అంశాలపై ఆరా తీసినట్లు సమాచారం. మరో వైపు టాస్క్ ఫోర్స్, ఎస్ ఐబీ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన గట్టుమల్లును పోలీసులు గురువారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలపై ప్రశ్నించి, వాంగ్మూలం నమోదు చేశారు. తననెందుకు అదుపులోకి తీసుకున్నారని ప్రశ్నించడంతో, ఓ ఉన్నతాధికారి తనదైన శైలిలో విచారించినట్లు ప్రచారం జరిగింది.



ఉద్యోగ విరామణ పొందినా ఓఎస్డీగా విధులు : హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ లో సుదీర్ఘకాలం పనిచేసిన రాధాకిషన్ రావు తో పాటు ఆయన బృందంపై కూడా పలు ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వ పెద్దలు తాము లక్ష్యంగా చేసుకున్న ప్రత్యర్థులను రాజకీయంగా తమకు అడ్డు తొలగించుకునే లేదా దారికి తెచ్చే బాధ్యతను టాస్క్ ఫోర్స్ కు అప్పగించేవారని ప్రతిపక్షాలు బహిరంగంగానే ఆరోపించేవి. రాధాకిషన్ రావి మల్కాజిగిరి ఏసీపీ గా ఉన్నప్పుడు ఓ కాంగ్రెస్ నేత ఆత్మ హత్యకు కారకులయ్యారనే అభియోగాలు ఎదుర్కొన్నారు. విచారణ అనంతరం ఆ కేసు నుంచి బయట పడ్డారు. గత ప్రభుత్వంలో టాస్కోర్స్ లో కీలకంగా వ్యవహరించారు. నగర కొత్వాల్ లో ఎవరున్నా ప్రభుత్వ అండదండల కారణంగా రాధాకిషన్ రావుకే ప్రాధాన్యం ఉండేది. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా రెండు విడతలుగా ఆయనే ఓఎస్డీ గా కొనసాగించడం వెనక అప్పటి ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది. కానీ శాసన సభ ఎన్నిక నియమావళి అమల్లో ఉన్న సమయంలో రాధాకిషన్ రావుపై అప్పటి కమిషనర్ సందీప్ శాండిల్య ఎన్నికల కమిషన్ కు ప్రత్యేక నివేదిక పంపించడంతో ఆయనను టాస్క్ ఫోర్స్ బాధ్యతల నుంచి తప్పించారు. ఎన్నికలఫలితాల అనంతరం ప్రభుత్వం మారడంతో ఆయన తన పదవికి రాజీనామా చేసారు .

---

హైకోర్టు న్యాయమూర్తి --- జస్టిస్ మౌసమీ భట్టాచార్య

తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ మౌసమీ భట్టాచార్య గురువారం ఉదయం 28వ తేదీన ప్రమాణ శ్వీకారం చేశారు. మొదటి కోర్టు హాలులో ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ మౌసమీ భట్టాచార్యతో ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు రాష్ట్రపతి జారీ చేసిన బదిలీ ఉత్తర్వులను, ప్రమాణ స్వీకారం చేయించే బాధ్యతలను ప్రధాహనా న్యాయమూర్తికి అప్పగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రిజిస్టర్ జనరల్ చదివి వినిపించారు. జస్టిస్ మౌసమీ భట్టాచార్య రోటరీ అంబాసిడర్ స్కాలర్ షిప్ తో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ నుంచి ఎల్ ఎల్ ఎం చేశారు. కలకట్టాతో పాటు ఢిల్లీ, పాట్నా, హైదరాబాదులోని ఉమ్మడి హైకోర్టులతో పాటు సుప్రీం కోర్టులో వాదనలు వినిపించారు. పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ ఎ. సుదర్శన రెడ్డి, బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.

నరసింహారెడ్డి. పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావు, అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ మౌసమీ భట్టాచార్య కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు.

ఐరాస సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధిగా కమల్ కిషోర్ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ డీ ఎం ఏ ) ఉన్నతాధికారి కమల్ కిశోర్ (55) ఐక్యరాజ్య సమితి (ఐరాస ) సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులయ్యారు. విపత్తు ముంపు తగ్గించే విషయాల్లో ఆయన సెక్రటరీ జనరల్ కు అలహానివ్వనున్నారు.



టికెట్ రాలేదని ఆత్మహత్యా యత్నం చేసుకున్న ఎంపీ కన్నుమూత: ఎన్నికల ముందు తమిళనాడులో విషాదం చోటుచేసుకుంది. ఈనెల 24న ఆత్మహత్యా యత్నం చేసిన ఈరోడ్ ఎంపీ, ఎండీఎంకే సీనియర్ నేత ఎ. గణేశ మూర్తి (77) కోయంబత్తూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఈ సారి పార్టీ టికెట్ కేటాయించక పోవడంతో కుంగుబాటుకు గురై న ఆయన విషం తీసుకున్నారు. వైద్యులు ఆయనను కాపాడేందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.

**Supreme Court :** న్యాయ వ్యవస్థకు ముప్పు..సీజేఐ కి 600 మంది లాయర్ల లేఖ కొంతమంది న్యాయ వ్యవస్థను ప్రభావితం చేసేందుకు, సమగ్రతను దెబ్బ తీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, దీని మీద చర్యలు తీసుకోవాలంటూ 600 మంది లాయర్లు సీఐఐ జస్టిస్ చంద్రచూడ్‌కు లేఖ రాశారు.సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మనన్ కుమార్ మిశ్రా లాంటి వారు ఇందులో ఉన్నారు. సుప్రీంకోర్టు CJI కి లాయర్ల లేఖ : దేశంలో అన్నింటి కంటే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు-(Supreme Court). ఇక్కడ కచ్చితంగా న్యాయం జరుగుతుందనేది అందరి విశ్వాసం. కాని దాన్ని దెబ్బ తీస్తూ కొందరు న్యాయ వ్యవస్థను ప్రభావితం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టు లాయర్లు. ముఖ్యంగా రాజకీయ నాయకులకు సంబంధించిన కేసుల్లో లాయర్ల మీద ఒత్తిడి పెరుగుతోందని ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించి ముఖ న్యాయవాదులు సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మనన్ కుమార్ మిశ్రా, ఆదిష్ అగర్వాలా, చేతన్ మిట్టల్, పింకీ ఆనంద్, హితేష్ జైన్, ఉజ్వల పవార్, ఉదయ్ హోల్లా, స్వరూపమా చతుర్వేది సహా దేశంలోని ప్రముఖ న్యాయవాదులు, భారతదేశ వ్యాప్తంగా దాదాపు 600 మందికి పైగా న్యాయవాదులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్(DY Chandrachud) కు లేఖ రాశారు. న్యాయవ్యవస్థలో రాజకీయం వేలు పెడుతోంది. పొలిటికల్ అజెండా(Political Agenda) తో కొందరు స్వార్థ ప్రయోజనాలను ఆశించి ఒత్తిడి తీసుకువస్తున్నారని సుప్రీంకోర్టు లాయర్లు అంటున్నారు. న్యాయపరమైన ప్రక్రియలకు ఆటంకం కలిగిస్తూ...కోర్టు ప్రతిష్టను దెబ్బ తీస్తున్నారని చెబుతున్నారు. దీని కోసం వాళ్ళు రకరకాల పనులు చేస్తున్నారు. కోర్టు తీర్పుల మీద తప్పుడు కథనాలు క్రియేట్ చేయడం లాంటివి కూడా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.కొందరు లాయర్లు ముందు రాజకీయనాయకుల్లో ముందు ఎవరినైతే తిడుతున్నారో తర్వాత వారి కేసులనే వాదిస్తున్నారు.

అప్పుడు నచ్చనివారు..తరువాత ఎలా కరెక్ట్ అనిపిస్తున్నారో తెలియడం లేదని లేఖలో రాశారు. అలాగే కోర్టు నిర్ణయం ఏదైనా కూడా అంగీకరించాల్సిందే... అలా కాకుండా చాలా మంది బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. సోషల్ మీడియా(Social Media) లో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. వ్యక్తిగత, రాజకీయ కారణాలతో కోర్టు ప్రతిష్ఠను దెబ్బతీసే ఇలాంటి ప్రయత్నాలను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించకూడదని లాయర్లు



లేఖలో కోరారు. న్యాయస్థానాలను రక్షించుకోవడానికి నిలబడే సమయం వచ్చిందని చెబుతున్నారు. అందుకే ఇలాంటి వాటి మీద కఠిన చర్యలను తీసుకోవాలని తమ లేఖలో కోరారు.

---

ఫోన్ ట్యాపింగ్ చేసి ... భార్యాభర్తల మాటలు విన్నారు -- సీఎం రేవంత్ రెడ్డి

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 200 ఓట్ల మెజార్టీతో కాంగ్రె గెలవబోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ ను దెబ్బ తీసే కుట్ర జరుగుతోంది. రేవంత్ రెడ్డిని దెబ్బ తీయాలని భాజపా, భారాస ఏకమయ్యారు మహబూబ్ నగర్ జిల్లాకు డీకే అరుణ ఏం చేశారు? ఆమె జాతీయ హోదా తీసుకు రావచ్చు కదా! కానీ పార్టీలో మాత్రం జాతీయ పదవి తెచ్చుకున్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత సంపత్ కు కాంగ్రెస్ లో మంచి పదవి వస్తుంది. వాల్మీకి, బోయలను ఆదుకునే బాధ్యత నేను తీసుకుంటాను .

---

కేటీఆర్ మాటలకు తగిన ఫలితం ఉంటుంది

ఎన్నికల కోడ్ ముగియగానే వాల్మీకి, బోయల డిమాండ్ లు నెరవేరుస్తాం. ఇప్పుడు అందరూ ఒక వైపు రండి. ఇప్పుడు మన ప్రభుత్వం ఉంది. ఢిల్లీలో మన పరిపాలనను అభినందిస్తున్నారు. ఎవరు ఏ సమస్యతో వచ్చినా, వాటి పరిష్కారం కోసం పనిచేస్తున్నాం. గత ప్రభుత్వం లో ట్యాపింగ్ చేసి, భార్య భర్తలు ఏం మాట్లాడుకున్నారో కూడా విన్నారు. ట్యాపింగ్ చేసి



వింటే ఏమవుతుందని కేటీఆర్ మాట్లాడుతున్నారు. ట్యాపింగ్ చేసిన వారు జైలులో చిప్పకూడు తినాల్సి వస్తుంది. కేటీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. తగిన ఫలితం ఉంటుంది. ఓటు విలువ తెలుసు. అందుకే ఢిల్లీ నుంచి వచ్చి ఓటు వేశా. లోక్ సభ ఎన్నికల్లో మహబూబ్ నగర్ నుంచి వంశీ చంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలి అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# సంభాషణ సంస్కృతం



దుర్గాప్రసాదరావు

## Lesson-9

### Unit-1

किमर्थम् ?( కిమర్థం ?=ఎందుకు ?) = **Why ?/ What for**

**Question:** भवान् किमर्थं पठति ? =భవాన్ కిమర్థం పఠతి? **Why do you study?**

**Answer:** अहं ज्ञानार्थं पठामि =అహం జ్ఞానార్థం పఠామి. **I study for knowledge**

**Question:** भवती कमर्थं स्नानं करोति? =మీరు ఎందుకు స్నానం చేయుదురు ? **Why do you take bath?**

**Answer:** अहं आरोग्यार्थं स्नानं करोमि=నేను ఆరోగ్యం కోసం స్నానం చేయుదును **I take bath for health**

**Question:** ते किमर्थम् उद्योगं कुर्वन्ति? వారు ఎందుకు ఉద్యోగం చేస్తున్నారు **Why do they do job?**

**Answer:** ते कुटुम्बपोषणार्थम् उद्योगं कुर्वन्ति=వారు కుటుంబాన్ని పోషించడంకోసం ఉద్యోగం చేస్తున్నారు **.They do job to feed the family.**

**Question:** स: / सा किमर्थं क्रीडति? అతడు /ఆమె ఎందుకు ఆడుచున్నాడు /న్నది? =**Why does he/ she play?**

**Answer:** स:/सा विनोदार्थं क्रीडति =అతడు వినోదం కోసం ఆడు చున్నాడు /న్నది **He/she plays for pleasure.**

### Unit-2 अपि (అపి) =మరియు also

अपि అనే పదానికి చాల అర్థాలున్నాయి. ముఖ్యమైనవి కొన్ని పరిశీలిద్దాం .

**1.** ఆపి అనే పదం ముందు ఉపయోగిస్తే అది ప్రశ్న ఔతుంది . अपि क्रियार्थं सुलभं समित्कुशम् ? **(Kalidasa)** అంటాడు కాళిదాసు . ఓ పార్వతి! ఇక్కడ హోమం మొదలగు క్రియాకలాపములకు సమిధలు దర్భలు సులభంగా దొరుకుతున్నాయా ? అని ఆ మాటలకర్థం

अपि भवान् संस्कृते वक्तुं शक्नोति? =నీవు సంస్కృతంలో మాట్లాడగలవా? **Can you speak in Sanskrit?**

**2.** अपि=ఐనప్పటికి **(Despite)**

अपि स्वर्णमयी लङ्का न मे लक्ष्मण रोचते |
जननी जन्मभूमिश्च स्वर्गादपि गरीयसी ||

**ఓ లక్ష్మణా! ఈ లంకా రాజ్యం బంగారం వంటిదే ఐనప్పటికీ నేనిక్కడ ఉండడానికి ఇష్ట పడను**

**ఎందుకంటే కన్నతల్లి , ఉన్నఊరు స్వర్గం కన్నా గొప్పవి .**

**3.** अपि = **also / too.**

स: संस्कृतं जानाति प्राकृतम् अपि जानाति = **స: సంస్కృతం జానాతి ప్రాకృతం అపి జానాతి . He knows Sanskrit. He knows Prakrit too / also.**

मोहन: न केवलं गृहकार्यं करोति स: उद्योगम् अपि करोति|

**మోహన: న కేవలం గృహకార్యం కరోతి ఉద్యోగం అపి కరోతి =**

**Mohan not only does the house hold duty, but also works in the office.**

राम: वनं गतवान् सीता अपि गतवती |=**రామ: వనం గతవాన్ సీతా అపి గతవతీ Rama went to forest. Sita also went.**

स: न केवलं पठति लिखत्यपि | = **అతడు చదవడమే కాదు వ్రాయగలడు కూడ. He not only writes but also speaks.**

**అపి అనే పదం ఉపయోగించి అన్ని అర్థాలలోను కొన్ని వాక్యాలు తయారు చెయ్యండి .**

**Unit-3**

अस्तु = **అస్తు** = **సరే, అలాగే Yes / So be it /let it be so**

भवान् कृपया मम गृहम् आगच्छतु=**.భవాన్ కృపయా మమ గృహం ఆ గచ్ఛతు.దయచేసి మీరు మా ఇంటికి రండి. You please come to my house**

अस्तु , आगच्छामि=**సరే తప్పకుండా వస్తా Yes, I do**

भवती कृपया संस्कृते वदतु = **భవతీ కృపయా సంస్కృతే వదతు .you please speak in Sanskrit**

अस्तु वदामि = **అస్తు వదామి Yes, I do**

भवान् कृपया असत्यं मा वदतु= **భవాన్ కృపయా అసత్యం మా వదతు . Kindly do not speak lie.**

अस्तु न वदामि = **సరే / అలాగే నేను మాట్లాడను Yes, I do not speak.**

**Unit-4**

**భూతకాలం**

**Past Tense**

| | (स:/सा ) | ( तौ) | (ते) |
|---|---|---|---|
| अपठत् | अपठताम् | | अपठन् |
| **(చదివెను)** | **(వారిద్దరు చదివిరి)** | | **(వారందరు చదివిరి)** |

| (त्वम् ) | (युवाम्) | (यूयम्) |
|---|---|---|
| अपठ: | अपठतम् | अपठत |

**(నీవు చదివితివి)        (మీరిద్దరు చదివితిరి)  (మీరందరు చదివితిరి)**

(अहम् )          (आवाम् )             (वयम् )

अपठम्             अपठाव             अपठाम

**(నేను చదివితిని)   (మేమిద్దరం చదివితిమి) ( మేమందరం చదివితిమి)**

(स:/सा )  अपठत्    **(He/She read)**

(तौ) अपठताम्  **(They two read)**

(ते)   अपठन् **( They all read)**

(त्वम् ) अपठ: **(you read)**

**(**युवाम्**)** अपठतम् **(You two read)**

**(**यूयम्**)** अपठत **(you all read)**

**(**अहम् ) अपठम्  **( I read)**

(आवाम् ) अपठाव **( We two read)**

(वयम् ) अपठाम **(We all read)**

**'పఠతి'అనే వర్తమాన క్రియాపదానికి ముందు 'అ'చేర్చి చివరనున్న 'తి'లోని  ఇ తొలగిస్తే past tense అయిపోతుంది .**

**ఇక సులభంగా   past tense పదాలు తయారు చెయ్యడం ఎలాగో తెలుసు కుందాం**

**Past Tense made easy**

**పుంలింగ శబ్దాలతో కూడినప్పుడు ఏకవచనంలో వాన్ అని బహువచనంలో వంత: అని స్త్రీ లింగం ఏక-వచనంలో వతీ అని బహు వచనంలో వత్య: అని చేర్చి భూతకాలప్రయోగాలు చెయ్యొచ్చు .**

**Masculine-Singular (**पुंलिङ्गे**)**          **Masculine Plural**

पठितवान्                          पठितवन्त:

**Feminine Singular (**स्त्रीलिङ्गे**)**          **Feminine Plural**

पठितवती                          पठितवत्य:

**This pattern is applicable for all persons i.e. III, II and I . See the table.**

**Singular number**                    **plural number**

(स:) (बालक:) पठितवान् **(M)**        **(** ते) ( बलाका: ) पठितवन्त:

(सा) (बालिका) पठितवती (F)        ( ता: ) (बालिका: )पठितवत्य:

(भवान्) पठितवान् (M)              (भवन्त:) पठितवन्त:
(भवती) पठितवती (F)              ( भवत्य:) पठितवत्य:

(अहम् ) पठितवान् (male)        (वयम् )  पठितवन्त: (male)
(अहम्)पठितवती(Female)        ( वयम् ) पठितवत्य: (Female)

**ఈ క్రింది క్రియాపదాలతో వాక్యాలు తయారు చెయ్యండి .**

2. लिखति <  लिखितवान् -- लिखितवन्त:--लिखितवती –लिखितवत्य:
3. क्रीडति < क्रीडितवान् – क्रीडितवन्त:-- क्रीडितवती  क्रीडितवत्य:
4. पश्यति  <  दृष्टवान् –दृष्टवन्त: --. दृष्टवती  -- दृष्टवत्य:
5. दर्शयति<   दर्शितवान् – दर्शितवन्त:-- दर्शितवती --दर्शितवत्य:
6.  वक्ति (वदति) < उक्तवान् – उक्तवन्त: -  उक्तवती-उक्तवत्य:
7. गच्छति< गतवान्-गतवन्त: -  गतवती- गतवत्य:
8. पिबति< पीतवान्- पीतवन्त:--  पीतवती- पीतवत्य:
9. खादति< खादितवान्-खादितवन्त:-- खादितवती– खादितवत्य:
10. पृच्छति < पृष्टवान् -पृष्टवन्त: - पृष्टवती- पृष्टवत्य:
11. नयति < नीतवान् – नीतवन्त: -- नीतवती -- नीतवत्य:
12 . आनयति < आनीतवान्- आनीतवन्त:-- आनीतवती –आनीतवत्य:
13. पोषयति < पोषितवान् -- पोषितवन्त:  -- पोषितवती –पोषितवत्य:
14. करोति < कृतवान् – कृतवन्त:-- कृतवती कृतवत्य:
15. ददाति< दत्तवान् – दत्तवन्त: -- दत्तवती -- दत्तवत्य:
16. पूजयति< पूजितवान् –पूजितवन्त: -पूजितवती –पूजितवत्य:

**Translate the following sentences in Sanskrit.**

**1. He read a letter. అతడు ఉత్తరం చదివెను**

**2. I wrote an examination.నేను పరీక్ష వ్రాసితిని**

**3.  Girls went to school.బాలికలు పాఠశాలకు వెళ్ళిరి**

**4.Boys played foot ball. బాలురు ఫుట్ బాలు ఆడిరి**

**Teacher asked a question.ఉపాధ్యాయుడు ప్రశ్న అడిగెను**

You came to my house yesterday. నువ్వు నిన్న మా ఇంటికి వచ్చితివి
Mother gave money.మా అమ్మ డబ్బు ఇచ్చెను
You all did your job well. మీరు మీ పని బాగా చేసితిరి
Father worshipped God. తండ్రి పూజ చేసెను
The girls brought a book బాలికలు పుస్తకం తెచ్చిరి
I drank milk.నేను పాలు త్రాగితిని
Boys ate food. They went to school.బాలురు అన్నం తినిరి . వారు బడికి వెళ్ళిరి .
Girls took their books and went home.బాలికలు పుస్తకాలు తీసుకొనిరి ఇంటికి వెళ్ళిరి
మనకు కొన్ని క్రియా పదములు తెలియనప్పుడు 'కరోతి' అనే పదాన్ని చేర్చి చెప్పవచ్చును ఉదా:-పూజ-యతి అనడానికి పూజాం కరోతి ( worshipping) అనొచ్చు.
పఠతి అనడానికి బదులు పఠనం కరోతి అనొచ్చు
అలాగే నిద్రాం కరోతి निद्रां करोति (sleeping)
भाषणं करोति (speaking)- (पठनं करोति)= reading
( दानं करोति) = giving/offering
(पाकं करोति)=cooking
(प्रश्नं करोति) = asking
(दर्शनं करोति) =seeing /visiting
(पानं करोति)= drinking
पुस्तकं पठति అనడానికి पुस्तकस्य पठनं करोति. అలాగే क्षीरं पिबति అనడానికి क्षीरस्य पानं करोति అనొచ్చు .
ఈ విధంగా ఎన్నైనా క్రియాపదాలు ప్రయోగించొచ్చు . ఈ విధంగా కరోతి అనే క్రియా పదాన్ని ఉపయోగించి వీలైనన్ని వాక్యాలు తయారు చెయ్యండి .


**Sanskrit Sloka-9**

On seeing the beautiful dance performed by peacock, a poor and dirty cock, thinking himself to be a peacock dances in a very ugly manner by moving its small tail hither and thither. This is the way of a stupid person.

దృష్ట్వా బర్హిణనృత్తం కుక్కుట పాశోऽపి బర్హిణం మన్య:
నృత్యత్యచారు పుచ్ఛం వితత్య ముర్ఖస్య రీతిర్నష్యేవం
నీచమైన కోడి అందమైన నెమలి నాట్యాన్ని చూసి తనను నెమలిగా ఊహించుకుని తోక ఊపుకుంటూ చాల అసహ్యంగా నాట్యం చేస్తుంది . లోకంలో మూర్ఖుని రీతి కూడ ఇలాగే ఉంటుంది . మూర్ఖుడు కూడ ఉత్తములను చూసి తనను కూడా ఉత్తమునిగా భావించుకుంటూ అసహ్యంగా ప్రవర్తించి నవ్వుల పాలౌ-తాడని భావం.

# థైరాయిడ్ సమస్య

30 ఏళ్ళ వయసు గల ఒక మహిళ తరుచుగా అలసట, నీరసం, వొళ్ళు నొప్పులు తో పాటు జుట్టు రాలడం, బరువు పెరగడం వంటి సమస్యల తో బాధపడు-తూ ఉండటము వలన చికిత్స కేంద్రానికి వెళ్ళింది. ఆమెకు రక్త పరీక్షలు చేయగా, Thyroid hormone శరీరం లో తక్కువగా ఉండడము వలన, thyroxine hormone మాత్రలు వేసుకో-మని వైద్యులు సలహా ఇచ్చారు. Thyroid అనే మాట విననివారు బహుశా ఉండకపోవచ్చు. మన శరీరం లో ఉండే Endocrine సిస్టం అనగా నినాలిక/ నాళము గ్రంధి వ్యవస్థత కు సంబందిం-చిన అతి పెద్ద అంగము ఈ Thyroid. Thyroid మెడ లోని ముందు భాగం లో సీతాకోక చిలక ఆకారము లో ఉంటుంది . చిన్నదాయినప్పటికి , దీని నుండి ఉత్పత్తి అయ్యే హోర్మోన్స్ శరీరం లో metabolism కొరకు అగ-త్యము. మన మెదడు లో ఉండే hypothalamus మరియు pituitary అనబడే అంగములు, Thyroid కి హోర్మోన్స్ ఉతపత్తి



చేయమని సిగ్నల్స్ పంపిస్తాయి. ఈ Thyroid నుండి ముఖ్యము-గా Thyroxine(T4) మరియు Tri-iodothyronine(T3) అనే హోర్మోన్స్ ఉత్పత్తి అవుతాయి, దీనికి మన ఆహారము లో ఉండే Iodine కూడా చాలా అవసర-ము. ఈ hormones ఉత్పత్తి తగ్గే ప్రక్రియని Hypothyroidism అంటారు. అన్ని రకాల Thyroid సమ్యలు మగవారితో పోలిస్తే అడ వారి లో ఎక్కువ అని చేపవచ్చు. Hypothyroidism ఎం-దువలన వస్తుంది? అనేక కారణాల వలన ఇది జరగ-వచ్చు. అన్నిట్లోనికి ముఖ్యమైనది Hashimoto's/autoimmune thyroiditis, దీనిలో antigen-antibody reaction వలన thyroid కణాలు నష్టానికి గురియ్యి, hormone ఉత్పత్తి తగ్గుతుంది. మన దేశములో Hypothyroidism కి అతి ముఖ్య కారణము ఆహారము లో లేదా కొన్నిప్రాంతాలలో లో-ముఖ్యముగా కొండల ప్రాం-

తా ల లో (mountainous areas) లో Iodine లోపము. వీటి తో పాటు మెదడు లో ఉండే Hypothalamus/ pituitary లోపములు వలన మరియు కొన్ని సారులు Hyperthyroidism(thyroid hormone లెవెల్ ఎక్కువ గా ఉండే ప్రక్రియ) కు మందులు లేక radiation తో చికిత్స చేసినప్పుడు మరియు వేరే ఇతర కారణాల వలన కూడా thyroid hormone ఉత్పత్తి తగ్గి, Hypothyroidism రావచ్చు

Hypothyroidism లక్షణములు ఏమిటి?

అలసట, నీరసము, బరువు పెరగడము, చలి తట్టుకొనే శక్తి తగ్గడము, జుట్టు రాలడం లేదా పలచబడడము, జీర్ణ శక్తి తగ్గడము తో మలము సరిగ్గా అవ్వకపోవడము, పని లేక వ్యాయామము తో ఆయాస పడడము , వొళ్ళు నొప్పులు, ఆడవాళ్ళలో రుతుస్రావము, గర్భ దరణ కు సంబందించిన సమస్యలు ముఖ్యముగా periods సరిగ్గా రాకపోవడము లేక ఎక్కువుగా బ్లీడింగ్ అవ్వడము, గర్భిని అవ్వడానికి కష్టం లేదా అయ్యాక విఘుతము-(miscarriage) అయ్యే అవకాసము ఎక్కువ గా ఉండవచ్చు . ఈ లక్షణముల తో పాటు మెడ లో thyroid సైజు/ప్రమాణము పెరిగి goitre కు దారి తీయవచ్చు.

Hypothyroidism ని ఎలా నిర్ధారిస్తారు.

ఇది అతి సులభంగా చేయవచ్చు. రక్త పరీక్ష చేసి హార్మోనే లెవెల్స్ చెక్ చేస్తారు. Hypothyroidism లో thyroid hormone levels (T4 and T3) తక్కువ అవుతాయి మరియు TSH( thyroid stimulating hormone) హెచ్చుఅవుతుంది. మెదడు లో ఉండే Hypothalamus/pituitary లోపము ఉన్నప్పుడు పైన చెప్పిన T4,T3 తో పాటు TSH కూడా తగ్గుతుంది.

దీనికి చికిత్స ,నివారణ ఎలాగా?

Thyroid hormone (thyroxine)

మాత్రలు జీవితాంతము తీసుకోవలసిన అవసరము ఉంటుంది.. ఈ మందు మొదలు పెట్టాక 6 వరాల తరువాత thyroid hormone లెవెల్ చెక్ చేసి, dose మార్చవలసి రావచ్చు. ఒక సారి లెవెల్ నొర్మల్ అయ్యాక ఏడాదికి ఒక సారి చెక్ చేస్తే చాలు. Thyroid hormone dose మరియు level సుబద్ధముగా ఉండడము చాలా అవసరము, ఎందుకంటే చాల తక్కువ dose వలన ఉపయోగము ఉండదు. అలాగే dose ఎక్కువైనా, hormone లెవెల్ పెరిగి కొత్త సమస్యలు ముఖ్యముగా పెద్ద వయసు వారి లో గుండె దడ పెరగడం, యముకుల బలహీన చెందడము లాంటివి జరగవచ్చు. Hypothyroidism ఉన్న అడ వారు గర్భిని అయితే, dose మార్పిడిలు అవసరముబడచ్చు. Iodized uppu( ఉప్పు కి Iodine కూర్చుట) వలన Hypothyroidism సంభవించే అవకాసము తగ్గించ వచ్చు. Thyroid పైన చెప్పుకున్నట్టు శరీరం లో చిన్న అంగము అయినప్పటికి అది పంపిణి చేసే హార్మోన్స్ వలన చాలా కీలకమైనది. ఈ Hypothyroidism వలన వచ్చే సమస్యలు మొదటి దశలో చిన్న గా అనిపించి నప్పటికి, చికిత్స పొందక పోతే తీవ్రమైన పరిణామాలకు దారి తీయచ్చు ,కనుక దీని గురుంచి అవగాహన ఎంతో అవసరము. దీనిని అతి సులభంగా రక్త పరీక్ష చేసి కనుగొనవచ్చు కాబట్టి, పైన చెప్పిన లక్షణములు ఏమైనా ఉన్నట్లు అయితే, చికిత్స కేంద్రానికి వెళ్లి పరీక్షించు కొనుట మంచిది. ■

# ఆశావహదృక్పథం




ఒక గదిలో నాలుగు క్రొవ్వొత్తులు ఉన్నాయి. గదిలోని వాతావరణం చాలా సున్నితంగా, నిశ్శబ్దంగా ఉన్నది. ఎంతగా అంటే..వాటితో అవి మాట్లాడుకుంటుంటే వినిపించేంతగా... అందులోని ఒక క్రొవ్వొత్తి అంటున్నది.

మిత్రులారా.. నేను "శాంతిని". ఈ ప్రపంచాన్ని మీరు చూస్తున్నారు కదా.. వ్యక్తులందరిలో కోపం, ఆందోళన, వ్యగ్రత, అసహనం లాంటివి పెచ్చుపెరిగి, సహజీవనం చేయవలసిన వారే.. కుల మత వర్గ ప్రాంత భాషా భేదాలతో.. ఒకరితో ఒకరు అనునిత్యం చిన్న కారణాలపై ఘర్షణ పడుతున్నారు.. ఈ పరిస్థితులు నా ఉనికినే ప్రశ్నిస్తున్నాయి. ఈ పరిస్థితిలో ఈ భూమిపై నేను మనుగడ సాగించలేను.. వెళ్లిపోతున్నాను.. సెలవు.. అంటూ ఆరిపోయింది.. తదుపరి మరొక క్రొవ్వొత్తి ఇలా అన్నది... నాపేరు.. "నమ్మకం".. శాంతి లేని చోట ప్రజలలో ఒకరి పట్ల ఒకరికి నమ్మకం నిలువదు. ఓరిమి సహనములే నా ఉనికికి ఊపిరులు.. అవి కాగడా పెట్టి వెదికినా ఈ ప్రపంచంలో కనిపించడం లేదు. విద్య నమ్మకాన్ని పెంచాలి.. శాంతిని నిలపాలి. కానీ ఈనాడు ఆ విద్యయే మానవ వినాశానికి దారులు వెతుకుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 30 వేలకు పైగా శాస్త్రజ్ఞులు మానవ హననానికి ఉపకరించే మారణాయుధాల సృష్టికై అనునిత్యం పరిశ్రమిస్తున్నారు.. ఇలాంటి దుర్భర పరిస్థితులలో..

నా ఉనికిని చాటుకోలేను.. మిత్రులారా మీ ఇప్పటి వరకు మీరందించిన సహకారానికి కృతజ్ఞతలు.. సెలవు.. అంటూ ఆ క్రొవ్వొత్తి ఆరిపోయింది.. మరొకక్రొవ్వొత్తి..ఇలాఅంటున్నది.. నా పేరు "ప్రేమ". ఈ జగత్తును నిలిపేది, పరస్పర అంగీకారాన్ని, ఆదరణను పోషించేది ప్రేమయే. అది నిలిచేది.. పరస్పరాధారిత సమాజంలోనే.. అయినా ఒకరినొకరు మోసాలు చేసుకుంటూ.. అవసరాలు ప్రాతిపదికగా మాత్రమే బ్రతుకుతున్నారు. ఆత్మీయులు కూడా తమలోని సహజమైన ప్రేమను కలుషితం చేసుకుంటున్నారు. ఇలాంటి సమాజంలో నా ఉనికి ప్రయోజనం లేకుండా ఉన్నది. ప్రయోజన రహితమైన జీవనం ఆదరణీయం కాదు. కాబట్టి మిత్రులారా.. నేనూ సెలవు తీసుకుంటాను' అంటూ ఆరిపోయింది. ఇంతలో ఒక చిన్న పాపాయి ఆ గదిలోనికి వస్తూ.. ఆరిపోతున్న మూడు క్రొవ్వొత్తులను,వాటిమధ్య జరిగిన సంభాషణను విన్నది. భయంతో వణికి పోతూ.. మిత్రులారా.. ఎందుకు మీరు నిరాశావాదంతో ఆరిపోయారు. ప్రపంచంలో మంచి చెడులు సహజం కదా.. మీరు మీ సకల శక్తి యుక్తులను వినియోగించి చివరి శ్వాస వరకు మీమీ కర్తవ్యాలను నిర్వహించేందుకు శ్రమించాలి.. క్రొత్తగా ఎన్నో ఆశలతో..ఆశయాలతో ఈ గదిలోకి అడుగుపెడుతున్న నాకు ఈ చీకటి భయంకరంగా కనిపిస్తున్నది. అంటూ భయంతో ఏడవడం ఆరంభించింది. అది చూచిన నాలుగవ క్రొవ్వొత్తి.. ఆ పాపాయిని అనునయిస్తూ... అమ్మా.. భయపడకు.. నా పేరు "ఆశావహ దృక్పథం".. నేను జీవించి ఉన్నంతవరకు.. వీటిని తిరిగి వెలిగించడం సాధ్యమే. బాధ పడితే.. రోదిస్తూ కూర్చుంటే సమస్యలు పరిష్కరింపబడవు. ఉన్న అవకాశాలను అన్వేషించు.. విజ్ఞతతో ఆలోచించు. అవకాశాలను వినియోగించుకుంటే సమస్యలు కూడా పరిష్కృతమౌతాయి. నేను తిరిగి వీటిని వెలిగించ గలను. నిన్ను నీవు నమ్ము.. నీలోని అంతర్గత శక్తి సామర్థ్యాలను నమ్ము.. ఆత్మవిశ్వాసం అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలదు... అంటూ ఆదరణతో అనునయంతో దగ్గరకు తీసింది. నేను ఇంకా వెలుగుతున్నాను.. ఆ జ్యోతిని ఆలంబనగా చేసుకొని మిగతా వాటిని వెలిగించు.. అంటూ కర్తవ్య బోధను చేసింది.. ఆ మాటలు విన్న పాపలో జ్ఞానోదయం అయింది. ఒక ప్రేరణ కలిగింది. కనులలో వెలుగు రేఖలు కనిపించాయి. దానితో ఆ క్రొవ్వొత్తిని తీసుకొని మిగతా వాటిని వెలిగించింది.. అన్నీ కలిసి.. ఆ గదిని వెలుగులతో నింపేసాయి. ఈనాటి పరిస్థితులు ఎలా ఉన్నా అవి తాత్కాలికమే.. మనలోని ఆశావహ దృక్పథం ఎలాంటి పరిస్థితులనైనా మార్చగలదు.. "భవిత"ను తీర్చిదిద్దగలదు. "భవిత" అనబడే పాపాయిని ఆనందంగా ఉంచాలి అంటే.. ఆశావహ దృక్పథంతోనే ముందుకు సాగాలి.. దాని వెంట శాంతి నడుస్తుంది.. నమ్మకమూ నడుస్తుంది.. ప్రేమా నడుస్తుంది. మిత్రులారా.. పరిస్థితులు ఎలా ఉన్నా మనందరిలోనూ ఆ "ఆశావహ దృక్పథం" అనే వెలుగులను ఆరిపోకుండా నిలుపుకోవడం అవసరం. ఆ వైపు శ్రమించే మనకు భగవంతుడు తోడుగా నిలవాలని ప్రార్థిస్తూ..

- పాలకుర్తి ఉమ

# భయం అంటే ఏమిటి?



అవును భయం అంటే ఏమిటి? ప్రేమ ఉనికిని గుర్తించక పోవడం.. భయం. ప్రేమ భయం.. ఈ రెండూ ఒక నాణానికి బొమ్మా బొరుసు లాంటివి. ప్రేమ రెండూ ఒకదానిని ఒకటి ఏనాడూ చూచుకోవు. కాకపోతే రెండూ ఒకదగ్గరే ఉంటాయి.. వాటిలో ఒకదాని ఉనికిని గుర్తిస్తే మరొకదాని గూర్చిన చింత ఉండదు.

భయపడడానికి కారణం ఏమిటి.. రెండవది ఉన్నదనే భావనయే భయానికి కారణం. నిజానికి ఉన్నది ఒక్కటే అంటుంది అద్వైతం. ఉన్నది ఒక్కటే అయినప్పుడు.. మిగతావన్నీ ఏమిటి? అన్నీ "ఉన్న ఒక్క దానిని ఆశ్రయించినవే".. ప్రేమ ఉన్నది అని గుర్తించిన



వేళ భయానికి ప్రత్యేక ఉనికి లేదు.. అది ప్రేమలో అంతర్భాగం మాత్రమే అవుతుంది.

భయం లేకపోతే? భయరహిత స్థితి లేదా నిర్భయ స్థితి.. ఆనందస్థితియే. వ్యక్తిలో ఆనందం లేకపోతే.. ఉండేది ఆశ మాత్రమే. భయం వల్ల తన ఉనికిని కాపాడుకోవాలనే భావన. దానితో దాచుకోవడం.. దాచుకోవడంలో తృప్తిలేమి. దానితో దోచుకోవడం.. దోచుకున్నదానిని రక్షించుకోవడానికి అధికార లాలసత. ఇవి ఒకదాని వెనుక మరొకటి. ఇది ఆశకు బీజం వేసి.. ఆశయానికి దూరం చేస్తుంది. "ఆశాపాశము దా కడున్ నిడువు లేదంతమ్ము" అన్నట్లుగా మనిషిని మ్రింగేసేది ఆశ. ఆశవల్ల అసంతృప్తి.. అసంతృప్తి వల్ల వ్య-



గ్రత.. వ్యగ్రత వల్ల అనిశ్చితి.. ఇలా ఒకదాని వెంట మరొకటి వెన్నాడుతూ అశాంతికి గురిచేస్తాయి.

దీనికి కారణం ఏమిటి? నాకు తెలుసు అనే వైఖరి (I- know- everything- Attitude). ఈ వైఖరి వల్ల మనకంటూ ఒక పరిధిని సృజించుకోని.. ఆ పరిధి యొక్క పరిమితులలో అన్నింటినీ ఇమిడ్చే ప్రయత్నం చేస్తుంటాము. వ్యక్తులను కూడా ఆ పరిమితుల దృష్టితోనే చూస్తుంటాము. అందులోకి రాని వ్యక్తిలపై అసహనం పెరిగిపోయి.. వారిపై ద్వేషభావనను పెంచుకుంటాము. ఒకసారి అలా కప్పేసుకున్న "నాకు తెలుసు అనే వైఖరి" సౌకర్యవంతమైన వృత్తం లేదా మండలంగా భావించి అందులోనుండి బయటకు రావడానికి ఇష్టపడము. సాధారణంగా మనలో చాలామంది జీవితాలు ఎదుటివారి అంచనాలకు, సామాజిక కట్టుబాట్లకు, మొహమాటంతో ఇతరులకు చేసిన వాగ్దానాలకు బంధీలుగా మారి స్వధరానికి లేదా యదార్థమైన, సరసమైన, స్వచ్ఛమైన జీవితాన్ని ఆస్వాదించే ప్రయత్నానికి ప్రతిబంధకాలుగా నిలుస్తాయి. అవి మన ఆశయాలను కూడా ఆశలుగా మార్చి దానికి అనుబంధంగా భయాన్ని చేరుస్తాయి.

మరి ఈ భయాన్ని, ఆశను అధిగమించడం ఎలాగా? స్వేచ్ఛగా జీవించడం నేర్చుకోవడం ద్వారా.. వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను అధిగమించవచ్చు. స్వేచ్ఛ అంటే బాధ్యతాయుత జీవన విధానం. బాహ్యమైన ప్రలోభాలకు, భయాలకు, ఆశలకు లొంగకుండా అంతర్గత భావనల కనుగుణంగా మనం ఎలా జీవించాలని కోరుకుంటున్నామో.. ఎవరితో ఎలా ఉండాలని కోరుకుంటున్నామో.. ఏం చేయాలని అనుకుంటున్నామో అలా జీవించడమే.. స్వేచ్ఛగా జీవించడం. దానినే జీవితం లేదా LIFE (Living in Freedom .. an Enquiry)



అంటారు. ఇక్కడ స్వేచ్ఛగా ఉండడం అంటే బాధ్యతాయుత ప్రవర్తనతో ఇతరుల హక్కులకు ఏ విధమైన భంగం వాటిల్లకుండా జీవించడం అనే అర్థం. స్వేచ్ఛ భద్రతలలో ఎన్నుకోవలసి వస్తే.. ముందుగా ఎన్నుకోవలసింది.. భద్రతయే.. భద్రతయే అభయాన్ని ఇస్తుంది.. సంతృప్తితో కూడిన ఆశయాన్ని మన ముందుంచుతుంది. నిరంతరంగా మన జీవితాన్ని ఉన్నతీకరిస్తుంది.

నిజానికి మనం చేసే ప్రతి పని మన ఆలోచనల నుండి ఉత్పన్నమయ్యేదే. మన ఆలోచనలు మనం పాటించే విలువల సమాహారమే. మనం పాటించే విలువలకు మూలం మన నమ్మకాలే.. అందుకే త్రికరణ శుద్ధిగా జీవించడమే బంధన రహితమైన లేదా భయరహితమైన జీవితంగా చెపుతారు. ఏది నమ్ముతామో మనం అలాగే మారిపోతాము. గొంగళి పురుగు సీతాకోక చిలుకగా మారగలనన్న నమ్మకమే దానిని సీతాకోక చిలుకగా మారుస్తుంది. బాధాకరమైన జీవితం నాది అనుకుంటే బాధలనే ఆకర్షిస్తాము.. అలాగే.. జీవితం రసాన్వితమైనది.. అందమైనది అని భావిస్తే.. ఆనందాన్ని ఆకర్షిస్తాము.

ఆశయాన్ని కోరుకుంటే అది ఆనందాన్ని ఆకర్షిస్తుంది. ఆశను కోరుకుంటే అది భయాన్ని ఆకర్షిస్తుంది. దానికి అసంతృప్తి అదనంగా ఉచితంగా లభిస్తుంది. జీవితంలో సమస్యలు ఉంటాయి.. అవకాశాలు ఉంటాయి. సమస్యల పరిష్కారం కొరకు తపన చెందడం కన్నా... అవకాశాలను అందిపుచ్చుకోవడం వల్లనే స్వేచ్ఛాయుత జీవితాన్ని ఆస్వాదించ గలము. ఎలా జీవించాలి దేనిని కోరుకోవాలనేది ఎన్నుకునే స్వేచ్ఛ.. అదేమన భవితను శాసిస్తుంది.

శుభాకాంక్షలతో...

పాలకుర్తి రామమూర్తి

# మనం మరచిపోతున్న ఉగాది



- వి.మధుసూదనరావు

మనం ప్రతి ఏటా ఉగాది పండగను చేసుకుంటాం కదా. 'ఎందుకు చేసుకోవాలి?' అని కొందరు అడగవచ్చు. వాళ్లకు సందేహం రావడం సహజమే. దానికి సమాధానం చెప్పాలి.కాబట్టి ఉగాది పండగ ప్రాముఖ్యత,దాని పుట్టుక గురించి తెలుసుకుందాం.

**ఉగాది అంటే కాల గమనం, కాల గణనం**

ప్రతి ఏటా ఉగాది పండగతోనే తెలుగువారికి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. కానీ రాను రాను ఉగాదికి ప్రాధాన్యం తగ్గుతుందేమో అనిపిస్తోంది. మారుతున్న కాలం, జీవన వేగం ఇందుకు కారణాలు.కాలంతో మనం పరుగులు తీస్తున్నాం. కానీ ఉగాదిని మరచిపోతున్నాం. నిజానికి ఉగాది కాలానికి సంబంధించిన పండగ. మన ఆచారాల ప్రకారం ఉగాదితోనే కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. మన సౌకర్యం కోసం కాలగమనాన్ని సంవత్సరాలుగా విభజించుకున్నాం. మన లెక్క ప్రకారం ఉగాదికి ముందు రోజు ఒక సంవత్సరం పూర్తవుతుంది.

**కాల'మహిమ'**

**'అంతా కాలమహిమ' అని అంటుంటాంకదా.ఎందుకంటే ...**

మన జీవితం అంతా కాలంతోనే ముడిపడి ఉంది కాబట్టే అలా అంటాం. పుట్టినప్పటి నుంచి కాల ప్రమేయం లేని సందర్భం లేదనే చెప్పాలి. మనం ఏపని చేసినా టైం ప్రకారం చేయాలి. లేకుంటే అవాంతరాలు వచ్చి ఆ పని కాకపోవచ్చు. ఎక్కడికి వెళ్లాలన్నా సమయానికి చేరుకోవాలి. లేకుంటే మనం కలుసుకోవాల్సిన వాళ్లు వెళ్లిపోవచ్చు. మనం ఆలస్యమైతే వాళ్లు దొరక్కపోవచ్చు. ఆఫీసులో విధి నిర్వహణకూ సమయపాలన ఉంటుంది. ఫలానా పని ఫలానా సమయంలోగా పూర్తి చేయాలనే సమయ నియమం ఉంటుంది. అలస్యంగా వెడితే ఇంటర్వ్యూ మిస్ అవుతాం. ప్రయాణాలప్పుడు రైలుకో, బస్సుకో, విమానానికో వెళ్లాల్సినప్పుడు టైంను ఖచ్చితంగా పాటించాలి. సమయపాలన చాలా ముఖ్యం. ఆలస్యమైతే... ఆ రైలో, బస్సో వెళ్లిపోతాయి. పిల్లల్ని కాస్త ఆలస్యంగా స్కూల్ కు తీసుకెడితే లోపలికి రానివ్వరు. ఆలస్యమైతే పరీక్ష రాయనివ్వరు. అంతెందుకు? మనం జరుపుకొనే పండగలు, ఉత్సవాలు, పుట్టిన రోజులు, పెళ్లి ముహూర్తం కూడా కాలంతో ముడిపడి ఉన్నవే.

**కాలం ప్రాధాన్యం**

ఇలా మన జీవితంలో ప్రతి దశలోనూ కాలానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. కాలంతోపాటు మనం నడవాలి. లేకుంటే వెనకబడతాం. మనల్ని ఎవరూ చూడరు.పట్టించుకోరు. ఒకవిధంగా పనికిరానివాళ్లమై పోతాం. కాలగమనంలో కాల గణన ఇంత ముఖ్యమైంది. అసలీ కాలం ఎప్పుడు మొదలైంది? ఎలా సాగుతోంది? అని ఆలోచిస్తే ... ఫ్లాష్ బ్యాక్ లోకి వెళ్లక తప్పదు. అప్పుడే దాని ప్రాధాన్యం అర్థమవుతుంది.ఎప్పుడో కొన్ని లక్షల సంవత్సరాల కిందటే కాలాన్ని లెక్కించడం మొదలైంది అంటారు. అప్పుడే కాల ప్రమాణాన్ని ఏర్పరుచుకోవడమూ జరిగింది. కాల గణన తర్వాతనే మన పండగలూ, ఆచారాలూ వచ్చాయి.

**ఉగాది ఎలా పుట్టింది?**

ఇది కాలానికి సంబంధించిన పండగ కాబట్టి కాలానుగుణంగానే ఇది పుట్టింది. కాల గణన కూడా అలాగే జరిగింది. చాలా ఏళ్ల కిందట కాలాన్ని గుర్తించారు. చంద్రుని వృద్ధి క్షయాలతో కాలమనేది ఉందని మనకు తెలిసింది. మనం ఒక నెలను మాసం అంటాం. 'మాస' అంటే చంద్రుడు ఉన్నాడు అని అర్థం. చంద్రుని వృద్ధి క్షయాలనే మాసం అన్నాం. వేద విధులు ఆచరించేందుకు మనం చాంద్రమానాన్నే ప్రామాణికంగా తీసుకుంటున్నాం. చంద్రుడు ఒక్కో నెలలో ఒక్కో నక్షత్రం దగ్గర ఉంటాడు. ఉదాహరణకు చంద్రుడు ఆషాఢ నక్షత్రం దగ్గర ఉంటే ఆ నెల ఆషాఢం.

### ఋతువుల విభజన

కాలంలో రుతువులు కూడా ఉన్నాయి. ఋతు విభజన ఎప్పుడు జరిగిందన్న దానిపై రకరకాల అభిప్రాయాలున్నాయి. అయితే, ప్రకృతిలో జరిగే మార్పుల్ని బట్టే సంవత్సరాన్ని ఆరు ఋతువులుగా విభజించుకొన్నాం. సంవత్సరమంతా కష్టపడిన రైతుకు నిండుగా పంట చేతికి రాగానే ఎంతో ఆనందంగా ఉంటుంది. ఆ ఆనందాన్ని పండగ రూపంలో పంచుకొంటాడు.

### సంక్రాంతే ఉగాది

పంటకారుకు, పంటకారుకు మధ్య ఉన్న కాలాన్ని ఏడాదిగానూ, మొదటి పంటకారును... అంటే పంట చేతికి వచ్చిన రోజును సంవత్సరాదిగానూ మొదట లెక్కించడం జరిగింది.తర్వాత అదొక ఆచారంగా, అలవాటుగా మారింది. పంట చేతికొచ్చే పుష్య, మాఘ మాసాల్లోనే మకర సంక్రాంతి వస్తుంది. ఈ సంక్రాంతిని ఉత్తరాయణ పుణ్యకాలమని, విషువత్ పుణ్య కాలమని అంటారు. విషువత్ అంటే పగలు, రాత్రి సమానంగా ఉండే రోజు. సూర్యుడు భూమధ్య రేఖపైన ఉండే కాలం. ఇలాంటి విషువత్తులు సంవత్సరానికి రెండుసార్లు వస్తాయి. మకర సంక్రాంతి ఆ రెండింటిలో ఒకటి. ఆరోజు నుంచి ప్రకృతిలో మార్పులు ప్రారంభమవుతాయి. కాబట్టి మొదట్లో... సంక్రాంతినే ఉగాది అనుకున్నారు.

### జనవరి 1 వారికి ఉగాది

పాశ్చాత్యులు కూడా కొద్ది తేడాతో మన సంక్రాంతినే నూతన వత్సరంగా పరిగణిస్తున్నారు. వాళ్లకు జనవరి ఒకటో తేదీతో కొత్త సంవత్సరం ఆరంభమవుతుంది. అయితే ... 'జనవరితోనే నూతన సంవత్సరం ఎందుకు ప్రారంభం కావాలి?' అని రోమన్ కవి డేవిడ్ జ్యోతిష శాస్త్రకారుడు జాన్స్ ను అడిగాడు. జనవరి నాటికి సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. అంతవరకూ పడుతున్న మంచు క్రమంగా తొలగిపోతుంది. ప్రజలకు ప్రకృతిపరంగా కొత్త జీవితం మొదలవుతుంది. కాబట్టి జనవరి నుంచే ప్రారంభమవుతుందని చెప్పాడు.

### రామాయణ కాలంలో...

రామాయణ కాలంలో వైశాఖం ఉగాది. ఇక మార్వాడీలు దీపావళినే ఉగాదిగా, కొత్త సంవత్సరంగా గుర్తించి ధనలక్ష్మి పూజ చేస్తున్నారు. బౌద్ధులు మాఘ మాసంలో అష్టక వ్రతంతో సంవత్సరాన్ని ఆరంభిస్తారు. కొందరు కార్తులను బట్టి ఋతు నిర్ణయం చేస్తారు. వాళ్ల ఆచారం ప్రకారం ధనిష్టా కార్తె ఉగాది. రామాయణ కాలంలో వైశాఖ, జ్యేష్ఠ మాసాల మధ్య ఉన్న వసంత విషువత్తు మహాభారత కాలానికి చైత్ర వైశాఖ మాసాలకు కదిలింది. దాంతో పాటే ఉగాది కూడా.

ఈ విషయంలో చరిత్రకారులు, పండితుల మధ్య వాదోపవాదాలు కూడా ఉన్నాయి. వాళ్లు ప్రాచీన తత్వవేత్తలు

చెప్పిన దాన్ని ప్రమాణంగా తీసుకున్నారు. మరికొంతమందికి వసంత పంచమి ఉగాది.

## సంవత్సరాది ఎందుకు మారింది?

ఉగాది ఇలా నెలలు మారడానికి కారణమేమిటి? శతపథ బ్రాహ్మణాల ప్రకారం ఏడాది కాలాన్ని నాలుగు నెలలున్న మూడు ఋతువులుగా మొదట విభజించడం జరిగింది.

ఒక్కొక్క ఋతువు ఆరంభంలోనూ కొన్ని వైదిక కర్మలూ, ఉత్సవాలూ చేసేవారు. వాళ్ల వాళ్ల ఆచారం ప్రకారం ఒక్కొక్కరూ ఒక్కో ఋతు ప్రారంభాన్ని ఉగాదిగా లెక్కించారు. దీనివల్ల హెచ్చుతగ్గులు వచ్చాయి. ఇంక ఇలా లాభం లేదని సూర్యాచారాన్ని, తక్కిన గ్రహచారాలనూ.. అంటే గ్రహాల ప్రయాణాన్ని ఆధారంగా తీసుకొన్నారు. సూర్యుడు విషువత్తులో ప్రవేశించిన రోజు నుంచి లెక్కకట్టి రాశుల్ని విభజించడం జరిగింది. ఇలా సౌరమానం ప్రారంభమైంది. సూర్యుడు ఒక రాశి నుంచి వేరొక రాశికి చేరడానికి సుమారు 30--31 రోజులు పడుతుంది. దాంతో చాంద్రమానానికి, సౌరమానానికీ క్రమంగా నెల తేడా రావడం మొదలైంది. చాంద్రమానంలో ప్రతి పందొమ్మిది సంవత్సరాలకూ ఏడు నెలలు అదనంగా చేర్చి లెక్క సరిచేశారు. కాబట్టి ప్రతి మూడు సంవత్సరాలకూ చాంద్రమానంలో ఒక అధికమాసం వస్తూంటుంది. ఖగోళశాస్త్రవేత్త  భాస్కరాచార్యుడు తన సిద్ధాంత శిరోమణి గ్రంథంలో సూర్యుడు చైత్రమాస శుక్లపక్ష పాడ్యమినాడు లంకా నగరాన ఉదయించడం వల్ల, లంక భూమధ్య రేఖమీద ఉన్నందున... ఆ రోజే ఉగాది అని లెక్కలు కట్టి చెప్పాడు. ఆరోజు దిన, మాస, వర్షారంభాలు ఒకేసారి ఆరంభం అవుతాయని రాశాడు.

## యుగం అంటే...

ఉగాది  అనే మాట 'యుగాది'కి వికృతి. యుగం అంటే ఒక కాల విభాగం. దాని ఆది 'యుగాది'. అదే క్రమేణా 'ఉగాది' అయింది. యుగాదులలోనూ, మన్వాదులలోనూ పితృకర్మలు, వ్రతాలు చేయడం పూర్వపు ఆచారం. కొన్నిచోట్ల నవరాత్రాలు చేస్తారు. ఉదయాన్నే లేచి, తలస్నానం చేసి, మరేమీ తినకుండా ఉగాది పచ్చడి తినడం మన ఆచారం.

## ప్రకృతిలో మార్పులు

ఉగాది నుంచే ప్రకృతిలో మార్పులు మొదలవుతాయి. ఉదాహరణకు వేపచెట్టు ఏడాది అంతా మామూలుగా ఉంటుంది. ఉగాదికి కొన్ని రోజుల ముందు నుంచీ పూత పూయడం ఆరంభమవుతుంది. పిందెలు వేస్తుంది. కాయలు, పళ్లు తయారవుతాయి. మిగతా ప్రకృతి అంతా శోభాయమానమవుతుంది. ఉగాది రోజు చంద్రోత్సవం జరిపించాలని మహాభారతంలో ఉంది. చాంద్రమానానికి సంబంధించిన పండగ కాబట్టి చంద్రోత్సవం జరిపిస్తారు.

### చాంద్రమానం ప్రమాణం

చాంద్రమానం అతి ప్రాచీన ధర్మశాస్త్రం. ఇతర ధర్మశాస్త్రాలకు ప్రామాణికం. వర్షాదిలో (సంవత్సరం ప్రారంభం) దానికే ప్రాధాన్యం ఉంది. కాబట్టి కర్మలకు కూడా దానినే ప్రామాణికంగా తీసుకోవాలి. ముస్లింలు, పార్శీలు, ఆర్యులు కూడా చాంద్రమానాన్నే పాటిస్తున్నారు. వారి సంవత్సరాదులు కూడా మన ఉగాది దరిదాపుల్లోనే వస్తున్నాయి.ఎంతో ప్రామాణికం, ప్రాధాన్యం ఉన్న ఉగాదిని ఒకప్పుడు వైభవంగా చేసేవారు. ఆచారాలు, సంప్రదాయాలు పాటించేవారు. ఇప్పుడా ప్రాముఖ్యత, ఆసక్తి క్రమంగా తగ్గుతున్నాయి.ఇప్పుడు ఉగాదిని ఏదో మొక్కుబడిగా చేస్తున్నాం. అలా కాకుండా ఉగాది పండగను మనస్ఫూర్తిగా చేసుకుందాం.

చివరగా ...  చైతన్యం సంకల్పబలం పాఠకులకు,ఎడిటర్ తీగవరపు శాంతి గారికి ఉగాది శుభాకాంక్షలు.

# ముదిమి నిర్వేదం



గుండాల మహాలక్ష్మీ

తల్లి గర్భంనుండే మొదలు ఆడపిల్లగా చావుబ్రతు-
కుల సుదీర్ఘ పోరాటం
ఆడిపాడే పసి ప్రాయంలో తండ్రి అదుపాజ్ఞలు
తాళిబొట్టు మెడను చేరాక భర్త చేతిలో బలిపశువు
అలుసైపోయిన ఆడతనం అనాదిగా అంతు
తెలియని అగాధం
సంసార సాగరంలో ఆటుపోటులని తట్టుకుని
ఏటికి ఎదురీదే అబలలెందరో!
ప్రశ్నించగ గొంతు రాని పోరాడే బలములేని కడు
అభాగ్యులు వీళ్ళు
చెక్కిలిపై జారే లెక్కలేని కన్నీటి చెమరింతలెన్నో
మక్కువతో లాలించే తన పవిటకొంగుకే తెలుసు
అంతకు మించిన స్నేహితులు ఆమెకి ఇంకెవరు?
పెదవిదాటని ఆమె స్వరం మూగగా తన గుండె
కుహరం లో భారంగా మూల్గు తుంది ఒంటరి
తనాన్ని మోయలేక!
బిడ్డలెందరున్నా ఆదరించు దిక్కులేక ఆత్మీయత
కానరాక అంతులేని వేదనతో అయిన వారి ప్రేమకై
అలమటించేను అనుక్షణం
ముసలితనం శాపమై నిర్వేదం నిండిపోయి గుం-
డెఆగిపోక బ్రతుకు మోయలేక శాపగ్రస్తులైయేరు
ఎందరో పెద్దమ్మలు
చూపులకందని దృశ్యాలు చేవలోని చేతులు
నడుము భారమై గమ్యాలు దూరమై నడువలేకు-
న్నా జాలితో క్షణమైనా కాలమాగదు
కన్నీటి పయనమై సాగకతప్పదు చీకటి ఆశల
వేకువ వెలుగును అన్వేషిస్తూ....
ఎదురుతిరిగితే వృద్ధాశ్రమాలు పిలుస్తాయి
అడిగితే ఆ కాస్త నీడ దూరమవుతుంది
కాలాన్ని చూస్తూ కాలం వెళ్ళదీస్తూ...
ఊపిరి ఉన్నంతవరకూ తనువు సహకరించకున్నా
తనవారి ఆత్మీయ పిలుపుకై ఎదురుచూసే చిన్న ఆశ
అస్సలు అలసిపోదు
సుడిగుండాలు వెంటేసుకుని
నలుగుతున్న మనస్సుకి నచ్చజెప్పుకుంటూ...
కాసిని నవ్వులకై జీవితం దీనంగా వెంపర్లాడుతుంది
తుది దుప్పటి కప్పుకున్నాక నాదన్నది ఏమి లేదన్న-
ది కూడా తెలియని అచేతన స్థితిలో అనుబంధాలకై
ఆరాటపడే ఆశల పోరాటమిది
బంధాలన్నీ శిధిలమైపోయినా కలవరాలన్నీ కడతేరిపో-
నివే అయినా
చెరిపేసిన కన్నీళ్ళన్నీ పవిటకొంగులో ఇంకిపోచున్నాయి
చూపుల ఆస్వాధనలో నటనలెన్నో లెక్కించలేదు తన
మనస్సు
పరువు ప్రతిష్ట అంటూ ప్రాకులాడే కుటుంబాలలో ము-
దిమిగాధను పట్టించుకోక ఎవరి పలకరింపు నోచుకోక
ఒంటరులై కాల ప్రవాహంలో ఓడిపోతున్న వనిత
తలరాతలెన్నో....
ఈ భవసాగర పయనం తప్పదు ఎవ్వరికి
కాకుంటే.,.. కాస్త ముందు వెనుకలే అందరికీ
ఇకనైనా మారండి మీ ప్రేమ కోసం పరితపించే ఇంటి
పెద్దలను వీలైతే నాలుగు ఊసులు చెప్పి వారి బోసున-
వ్వులో శృతికలిపి మానసిక ఆనందాన్ని పంచండి
దయచేసి కనీసం మానవత్వం తో ఒక్కనిమిషం ఆలో-
చించండి రేపటి మన స్థితిని.....

# మహాత్ముని సాక్షిగా



చివటం సుబ్బారావు

కరోనాలో భర్తని కొడుకిని పోగొట్టుకున్న విశాలాక్షి మేడంది ఏకాకి జీవితం అయినా ఆమె ఎప్పుడూ అలా ఫీలవ్వలేదు ఎందుకంటే ఉదయం నుండి సాయంత్రం వరకు తను గడిపేది పిల్లల మధ్యనే ఒక్క సెలవు దినాల్లో తప్ప క్రమశిక్షణకి విశాలాక్షి పెట్టింది పేరు పిల్లల్ని తమ పిల్లలుగా భావించినప్పటికీ తప్పు చేస్తే మాత్రం తొక్కిపెట్టి నారతీస్తుంది అందులో ఏవిధమైన దయ దాక్షిణ్యాలు ఉండవు అందుకే ఆ...డిగ్రీ కళాశాల లో తనంటే భయము భక్తి రెండూ ఉన్నాయి ఆరోజు క్లాస్ అయిన తరువాత ఆ... యిద్దర్ని పిలిచి చెప్పింది రేపు మీ పేరెంట్స్ ని తీసుకుని ఇంటికి రమ్మని వాళ్ళు తలూపి మౌనం గా క్లాస్ రూం నుండి బయటకి వెళ్ళి పోయారు ఉదయం వరండాలో కూర్చుని పేపర్ చదువుతున్న విశాలాక్షి గేటు చప్పుడు కావడంతో అటువైపు చూచింది శ్రీనుగాడు వాళ్ళ అమ్మా నాన్నతో రావడం గమనించి వాళ్ళని లోపలికి రమ్మని పిలిచింది మర్యాదగా శ్రీనుగాడు మాత్రం చేతులు కట్టుకుని భయం భయంగా చూస్తున్నాడు మేడం వైపు ఎదురుగా ఉన్న కుర్చీలను చూపుతూ సైగ చేసింది కూర్చోమని శ్రీనుగాడు అలా నిలబడే ఉన్నాడు గోడను ఆనుకుని వాళ్ళు మాత్రం మౌనంగా ఉండిపోయారు కుర్చీలో ఏం చేస్తుంటారమ్మా మీరు అడిగింది విశాలాక్షి కూలిపని చేసుకుంటాం తల్లీ వీడు మాకు ఒక్కగానొక్కడు కట్టపడి చదివించుకుంటున్నాం అమ్మగోరూ మావోడు ఏమైనా తప్పుచేసాడా అమ్మా! ఆడు ఏమైనా తప్పుచేత్తే చమించమని మీ కాళ్ళట్టుకుంటాం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఇద్దరూ తప్పు చేసింది వాడు కాదు మీరు వాళ్ళు ఒక్క సారిగా కంగారు పడుతూ ఒకరి ముఖాలు ఒకళ్ళు చూసుకున్నారు ఏనాడైనా మీరు వాడు ఎలా చదువుతున్నాడో అసలు కాలేజీ కి వెళుతున్నాడా కాలేజీ అయిన తరువాత తిన్నగా ఇంటికి వస్తున్నాడా రాత్రి ఎన్ని గంటల వరకూ చదువు తున్నాడు ఉదయం లేచి పుస్తకం తీస్తున్నాడా అనేవి ఒక బాధ్యత గల తల్లితండ్రులు గా మీరు ఆరా తీసారా రోజూ కాలేజీ కి వెళుతున్నాడు వస్తున్నాడు అంతవరకే మీకు తెలుసు వాడేదో కాలేజీలో ఉద్ధరించేస్తున్నాడనే భ్రమలో మీరున్నారు వాడు అడిగిందల్లా మీరు కాయకష్టంతో వచ్చిన డబ్బులతో కొని ఇచ్చేస్తున్నారు అయినా అంత ఖరీదైన సెల్ ఎందుకమ్మా కొనిచ్చారు వాడికి అది నలభై వేలకు పైనే ఉంటుంది అంత అవసరమా ఆమె రెట్టించింది సెల్ లేపోతే కాలేజీ కి రానీరని నాకు అజెంటుగా సెల్ కావాలని మారాం సేత్తే

ఆడి సదువు కంటే మాకు ఏదీ ఎక్కువ కాదని మెళ్ళో పుస్తులతాడు అమ్మేసి అప్పుడు కప్పుడు ఏభైయ్యేలు తెచ్చి ఇచ్చానమ్మగోరూ అంటూ ఆమె విశాలాక్షి దగ్గర తన గోడు విన్నవించుకుంది ఒక్కసారిగా విశాలాక్షి-కి హృదయం ద్రవించింది గుడ్లురిమి చూసింది శ్రీ-నుగాడివైపు విశాలాక్షి వాడు దించిన తల ఎత్తకుం-డా అలాగే ఉండిపోయాడు సెల్ కొన్నపటినుండి వాడు దాన్ని వదలడం లేదమ్మగో-రూ అర్ధరేత్రి అయిన దాంతోనే ఉంటన్నాడమ్మా ఏందిరా ఇంకా పడుకోవా అంటే సెల్లో పాటాలు వింటన్నా అంటన్నాడు అది కొన్ని తర్వాత తెల్లార్లూ కట్టపడి పిల్లోడు బాగా చదు-వుతున్నాడని మేం తెగ మురిసిపోతున్నావమ్మా ఆ ఇద్దరూ ఆనం-దాన్ని వ్యక్తం చేశారు విశాలాక్షి చెప్పింది వాడి బొంద సెల్ కొని మంచి పని చేసామని మీరనుకుంటున్నారు అది కొని వాడి జీవితాన్ని నాశనం చేసారని నేననుకుంటున్నాను వీడు ఈ మధ్య కాలేజీ కి సరిగా రావడం లేదు వచ్చినా సెల్తో ఆడుకుంటూ అమ్మాయిల-తో చాటింగ్లు చేస్తూ అసభ్యక-రమైన వీడియోలని చూస్తూ చదువుకి ఎగనామాలు పెడుతూ ఊరి బయట పార్కులో అమ్మా-యిలను వేసుకుని తిరుగు-తున్నాడు పార్కు లో ఓ పె-ద్దాయన బుద్ధిగా చదువుకోక నీ కిదేం పన్రా అని మందలిస్తే ఆ పెద్దాయన మీద తిరగబడ్డాడట ఎవర్రా ఆ పెద్దాయన మధ్యలో శ్రీనుగాడి తండ్రి అడిగితే సూరయ్య తాతని చెప్పాడు రగిలి పోయిన తండ్రి చేయి చేసు-కోబోతుంటే విశాలాక్షి వారించింది అమ్మగోరూ కన్నత-ల్లి కంటే ఎక్కువగా నా కొడుకుని కాపాడుతున్నారు వాణ్ణి మీరే కాపాడాలి అంటూ కాళ్ళు పట్టుకుని బోరున ఏడ్చింది శ్రీనుగాడి తల్లి సరే ఇకనైనా వీడిని జాగర్త గా చూసుకోండి అంటూ శ్రీనిగాడి-తో చెప్పింది ఇకపై నువ్వు బుద్ధిగా లేకపోతే టిసి ఇచ్చి పంపించేస్తా-నని బాధ్యతగా నడుచుకోమని హెచ్చరించగా నే శ్రీను మేడం కాళ్ళు పట్టుకు-ని క్షమించమని అడిగాడు. ఆమె సరే జాగ్రత్త గా చదువుకో అనిచెప్పిలోపలికివెళ్ళిపోయింది లోలోపల భరించలేని అవ-మానంతో కృంగిపోతూ అక్కడ నుండి వాళ్ళతో బయలు దేరాడు శ్రీనుగాడు

మధ్యాహ్నం ఒంటిగంటా ప్రాంతంలో గేటు ముందు తె-ల్లటికారు ఆగింది ఆరడు-గుల మనిషి మెడనిండా చేతులనిండా బంగారు ఆభర-ణాలు ధరించి ఎదురుగా ఉన్న గేటుని తెరుచుకుని సరాసరి లోపలికి వచ్చి వరండాలో ఉన్న సోఫాలో కూర్చుండి పోయాడు అతని పక్కనే ప్రియాంక ఉంది విశాలాక్షి మాత్రం ఎదురుగా అలా నిలబడే ఉంది ఎనిప్రాబ్లమ్ నన్ను రమ్మన్నారట తన చేతిలో ఉన్న కీ చైన్ గాలిలో తిప్పుతూ ఆడిగాడు విశాలాక్షిని మీరు ఏంచేస్తుంటారు అడిగింది ఆమె కూల్ గా రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తుంటాను రెండు వందల కోట్లకు అధిపతిని పేరు లక్ష్మీపతి ఇప్పుడు చెప్పండి మీ-ప్రాబ్లమ్ ఏమిటో తన హోదాను మరోసారి గుర్తుచేస్తూ అడిగాడు నైతిక విలువలు తెలియని అతని ముందు విశాలాక్షి చాలా సాఫీగా చెప్పింది ప్రాబ్లం నాకు కాదు మీకు అని ప్రియాంక ఏమౌతుంది సార్

ఆమె సూటిగా ప్రశ్నించింది నా ఏకైక గారాల కూతురు అని చెప్పాడు అయితే నేను చెప్పేది కూడా వినండి అంటూ విషయంలోకి వచ్చేసింది విశాలాక్షి ప్రియాంక డ్రగ్స్ కి బానిసైంది రెండు రోజుల క్రితం ఆమె బేగ్ ని చెక్ చేస్తే అందులో మత్తుకు సంబంధించిన కొన్ని హెరాయిన్ ప్యాకెట్స్ దొరికాయి చూడగానే షాకయ్యాను

ఈ మధ్య వెనుక బెంచీలో కూర్చుని తరచు వివాదానికి దిగుతూ ఆ మత్తులో అసభ్యకరమైన పదజాలాన్ని వాడుతూ క్లాస్ ని డిస్ట్రబ్ చేస్తోంది ఈ విషయం కాలేజీ యాజమాన్యం వరకూ వెళ్ళకుండా ఉండాలనే ఉద్దేశంతో పేరెంట్స్ ని తీసుకు రమ్మని చెప్పాను సార్ యాజమాన్యానికి తెలిస్తే ఏమౌతుంది

లక్ష్మీ పతి ప్రశ్నకి ఆమె సన్నగా చెప్పింది పరువు పోతుంది ఆపై టీ సి ఇచ్చి బయటికి పంపిచేస్తారని దయచేసి ఆమెని కాపాడండి కొంత కాలానికి ఆమె బ్రైన్ డెడ్ అయిపోతుంది చేతులెత్తి నమస్కరించింది ప్రాధేయపడుతూ అది నా కూతురు నా ఏకైక పుత్రిక నా వారసురాలు ఎంజాయ్ చేయనివ్వండి వయసులో చేయకపోతే ఇంకెప్పుడు ఈ జన్మ మరోసారి రాదు మేడం స్వేచ్ఛగా దాన్ని వదిలేయండి ఈ మాత్రం దానికి నా కూతురు ఏదో పెద్ద నేరం చేసినట్లు నన్ను ఇక్కడికి రప్పించి నా విలువైన సమయాన్ని వృధా చేసారు ఇంకెప్పుడూ ఇటువంటి పిచ్చి పనులు చేయకండి అంటూ విసురుగా వెళ్ళిపోయాడు కారు వైపు ప్రియాంక తన తండ్రి తో పాటు వెళ్ళి పోయింది

ఉదయం పదిగంటల ప్రాంతంలో కాలేజి రోడ్డులో ఉన్న గాంధీ బొమ్మ దగ్గర జనం గుమ్మిగూడియున్నారు అప్పటికే పోలీసులు అక్కడికి చేరుకున్నారు మహాత్ముని పాదాలపై తలవాల్చియున్న ఆ.. ముఖం యాసిడ్ దాడిలో రూపురేఖలు లేకుండా పోయింది శరీరమంతా పూర్తిగా కాలిపోయింది అక్కడ ఉన్న పోలీసులు జనాన్ని చెదరగొడుతున్నారు విద్యార్థులు కొంతమంది ఆందోళనకు దిగారు దోషులను కఠినంగా శిక్షించాలని ఉద్రిక్తత పెరిగింది.

మధ్యాహ్నం రెండుగంటల వరకు ఆ.. ఆందోళన కొనసాగుతూనే వుంది ఉదయం కాలేజికి వెళ్ళుతున్న ఆ మాతృమూర్తిపై పట్టపగలే నడురోడ్డుపై అంత దారుణంగా యాసిడ్ దాడి చేసింది ఎవరన్నది తెలియకముందే అదుపులోకి తీసుకున్నారు దోషిని అంబులెన్సు లో ఆ.. మాతృమూర్తి బావితరాలకు అందనంత దూరం గా తీసుకుపోతుంటే ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో కన్నీరు వీడ్కోలు చెబుతూ అలా చూస్తూ ఉండిపోయారు విద్యార్థులు జలసా జీవితం గడపవలసిన తను జైలు జీవితం గడుపవలసి వచ్చినందుకు తన కళ్ళముందే పోలీసు వ్యాన్ లో వెళుతున్న కూతురు వైపు నిర్ఘాంతపోయి అయోమయంగా అలా చూస్తూ ఉండిపోయాడు విశాలాక్షి మాటలు చెవిలో మారుమ్రోగాయి ఈ దుస్థితికి కారణం తన పెంపకమేనని పశ్చాత్తాపం తో కృంగిపోయాడు లక్ష్మీపతి మహాత్ముని సాక్షిగా.....

# త్రిమితీయం

ఎలక్ట్రాన్





'అమల అబల కాదు' అనే త్రిమితీయ చిత్రం శ్యాంగోపాలవర్మ చాలా భీతావహంగా, అయినప్పటికీ ముదావహంగా చిత్రీకరించి రెండు తెలుగు రాష్ట్రాలలోనూ విడుదల చేశాడు. ఆ సినిమా చూసిన ప్రేక్షకులు హాల్లో హాహా కారాలు చేసినా, అందులోని వాస్తవాన్ని సూక్ష్మదృష్టితో గ్రహించకలిగారు. తల్లీ, కూతురూ, అత్తా, కోడలూ ప్రతీ కుటుంబంలోనూ సామాన్యమే అయినా, అసాధారణ వ్యక్తులు. స్త్రీ పై నాలుగు అవతారాల్నీ అంచెలంచెలుగా దాలుస్తుంది, కూతురూ (ఆడపడుచూ), కోడలూ, తల్లీ, అత్తా ఒక క్రమణికగా చేసుకొని, కుటుంబాలలో చెలరేగే సంఘర్షణల్నీ, మిడిగుడ్లు వేసుకొని చూడ్డం తప్ప వేరేమీ చేయలేక అసహాయంగా నిల్చునే పురుషజీవుల్నీ- కలబోసి వేయించిన కథని చిత్రంగా మలిచి వదిలిన చిత్రం. అప్పడాల కర్రలూ, పెనం మీది అట్లూ, అట్లకాడలు, కాఫీకప్పులు వగైరాలు అనేక సందర్భాలలో ప్రేక్షకుల మీదకు రావడంతో చేతులు అడ్డం పెట్టుకోవడం, తర్వాత హాలంతా గొల్లుమని నవ్వడం జరిగింది. సెన్సారువారు ఆమోదముద్రవేసిన శృంగారసన్నివేశాల్లో నాయిక పమిటచెంగు గాలికి చెదిరి తెరలోంచి దూసుకొంటూవచ్చి మొహాలమీదకు రావడంతో, బంతిపూవులూ, చామంతి పూవులూ, గులాబీలూ మీదకు వచ్చి పడ్డంతో పట్టుకోవాలన్న ప్రేక్షకుల ప్రయత్నాలు మళ్ళీ మళ్ళీ నవ్వుల జల్లులు కురిపించాయి.

బాలకృష్ణ, గోపీకృష్ణ, రాధాకృష్ణ అనే ముగ్గురు స్నేహితులు కలిసి ఆ సినిమా చూసినా, ఎవరి టిక్కెట్లు వాళ్ళే క్యూలో నిల్చుని కొనుక్కున్నారు. టిక్కెట్టు ధర మల్టీప్లెక్స్ లో నూటఇరవైయ్యంటే మాటలు కాదు. పర్సులు వేరైనా స్నేహం స్థిరంగా ఉండడానికి ఇది మంచి పద్ధతి. మరుసటిరోజు వారి శ్రీమ-

తులుకూడా కలిసి వెళ్ళి, సినిమా చూశారు. సామూహిక ఖర్చుల విషయంలో మగవాళ్ళకంటే ఆడవాళ్ళు అణాపైసలతో సహా నిక్కచ్చిగా ఉంటారనేదీ సత్య-దూరం కాదు. సినిమా చూసిన తర్వాత స్త్రీ జనాలు శ్యాంగోపాల-వర్మమీద కారాలూ, మిరియాలూ నూరిపోస్తారనుకొన్నా, వారలా ప్ర-వర్తించక, సినిమా దర్శక నిర్మాత వర్మగారిని వేనోళ్ల పొగిడారు. ఎందుచేతనంటే తెరలోంచి దూసుకొని ప్రేక్షకులమీదకొచ్చే ఆయుధాలన్నీ స్త్రీ పాత్రలు కసి అనే మసిని కాటుకగా పెట్టుకొ-న్న నేత్రాలతో పురుష పాత్రల-మీదకు ప్రయోగించినవే కాబట్టి.

సినిమా విడుదలైనదికూడా వి-శేషప్రేక్షకాకర్షణీయమూ,ఆదర-ణీయమూ అయిన ఆరు వెండి-తెరల సినిమా సముదాయంలో. మల్టీప్లెక్సుల్లో సినిమా చూడ్డ-మంటేనే గొప్ప కాదా మరి! ఆరు-తెరల మీదా రోజుకి అయిదాటల చొప్పున అదే సినిమా! అంతేకాక ఆ ఊళ్ళో ఉన్న మరో పది సినిమా హాళ్లలోనూ ఆరింట అదే అయి-దాటల సినిమా. ఏతావాతా రోజుకి అరవై ప్రదర్శనలు. నాలుగేళ్ల-క్రితం కొనసాగించిన జనాభాలె-క్కల ప్రకారం ఆ ఊరి జనాభా అయిదులక్షలు. వయసొచ్చి, వయసులు ముదిరి, ఓట్లార్హత కల జనాభా ప్రస్తుతం నాలుగు లక్షల పైచిలుకే ఉండొచ్చు. మొదటి వారంలోనే కనీసం రెండు లక్షలకి పైగా నగరజనాలు సినిమా చూసేశారని పత్రికలు, వివిధ దూరదర్శన వాహికలూ, ఆ ఊరి స్థానిక గణాంకాలు తె-లియజేశాయి. ఇరు తెలుగు-రాష్ట్ర జనాలూ ఏభై పైచిలుకు శాతం చూసేశారని కూడా గణాంకాలు హోరెత్తిపోయాయి. ఏ ఇంట చూసినా ఈ సినిమా-గురించే ఆగని సంభాషణలు.

ఆ రోజు పాలవాడు నెలబిల్లు డబ్బుల కోసం బాలకృష్ణ ఇంటికి వచ్చాడు. విరుగు, పెరుగుల-తో సహా సుమారు 1150 ఇవ్వాలి. శ్రీమతి బాలమ్మ భర్త బాలకృష్ణ పర్స్ లోంచి దర్జాగా 1300 తీసి, పన్నెండు వందలు పాలవాడికి-చ్చింది. వాడు ఏభై తిరిగిచ్చాడు.

"శ్రీమతిగారు నూట ఏభై నొక్కే-శారు!" అన్నాడు బాలకృష్ణ చదు-వుతున్న పేపరు చాటునుంచి.

"మీ అమ్మగారడ్డొచ్చారుకాని, నన్నే కనక ఉద్యోగం చేయని-స్తే పాలవాడి బిల్లు మొత్తం నేనే యిచ్చేసేదాన్ని. మీ తల్లీ కొడుకు-లిద్దరూ కలిసి నాకు ఆర్థిక స్వా-తంత్ర్యం లేకుండా చేసేశారు!" అంది శ్రీమతి బాలమ్మ. 'అమల అబలకాదు' సినిమా మహత్యం అనుకొన్నాడు బాలకృష్ణ.

"అయినింటి ఆడపడుచుగా విద్యార్హత సాధించావు. దానికి నీ తల్లిదండ్రుల్ని నేనేమీ అనలేను. అది భావ్యం కాదు కూడా. కానీ అయినింటి కోడలిగా గడపదాటి ఉద్యోగం చేయాల్సిన అవసరం నీకులేదు.నీకెంతకావలిస్తే అంత మావాడిస్తాడు! నిర్మొహమాటం-గా అధికారస్వరంతో అడుగు!" అని బాలకృష్ణ తల్లి తన కోడలికి నూరి చెప్పిన మొదటి పాఠం!

అంత మంచి అత్తగారు లభించడం బాలమ్మకి గతజ-న్మల పుణ్యఫలితమే కదా? బాల-కృష్ణ నాన్నగారి పింఛను మొత్తం అంతా అతగాడి తల్లి తీసేసు-కొని ఇంటిఖర్చులు చేస్తుంది. ఆవిడకి కొడుకు జీతంసొమ్ము-లు ఇంటికోసం ఖర్చుపెట్టడం ఇష్టం లేదు. ఋణానుబంధం త్వరలో తెగిపోతుందేమోనని ఆవిడ భయం! అంత మంచి అమ్మ దొరకడం అతగాడి అదృష్టం. అయినప్పటికీ బాల-కృష్ణ కుబేరామాల్ లో ఇంటిస-రుకుల ఖర్చులూ, పాలబిల్లూ, కరెంటు బిల్లూ, సినిమాలూ, కేబుల్ నెట్ ఛార్జీలు, అందరి సెల్ ఛార్జీలు వగైరాలు, చె-ల్లించేస్తోనే ఉంటాడు.

"ఏభై నోట్లంటే నాకు నచ్చదు, అందుకని ఏభై మీ పర్సులో పెట్టి వంద నోటు తీసుకొంటున్నాను" అని నిర్మొహమాటంగా ఆ పని చేసింది. వెరసి బాలమ్మ ఆరోజు రెండువందలు లాగేసింది.

ఆఫీసులో బాలకృష్ణ గోపీకృ-ష్ణతో క్యాంటీనుకి వెళ్ళి, ఇద్దరూ కాఫీలు తాగి కౌంటర్లో ఏభై నో-టిచ్చాడు. కాషియర్ నోటు వెనక్కి తిరిగి ఇస్తూ "సారీ సర్, నోటు నకిలీది!" అన్నాడు. బా-లకృష్ణ మరో ఏభై నోటు తీసి-చ్చాడు. అదీ చెల్లనిదే! గోపికృష్ణ వెంటనే తన పర్స్ తీసి బాలకృష్ణ వద్దంటున్నా ఏభై నోటిచ్చాడు. కాంటీన్ వాడు "సర్! ఇదీ జాలీ నోటే! మీకెవరో (వెర్రివెధవాయి-

ల్ని చేసి) అంటగట్టినట్టున్నారు-!"అని తిరిగి గోపీకృష్ణకిచ్చేశాడు. అప్పుడు బాలకృష్ణ వంద నోటిస్తే, క్యాంటీన్ వాడు ఏభై నోటిచ్చాడు. బాలకృష్ణ భృకుటి ముడివేస్తూ చూసేసరికి, క్యాంటీన్ వాడు నవ్వుతూ,"సర్! ఇది మంచినోటే. తెల్లజాగాలో సంతకం చేశాను. ఎవరైనా చెల్లదంటే నాకు తిరిగిచ్చేయండి!" అన్నాడు.

గోపికృష్ణ ఆ సాయంత్రం ఇంటికి వెళ్ళేసరికి భార్య గోపిక డ్రాయింగ్ రూమ్ సర్దుతూ కనబడింది.

"నా కాలేజీ స్నేహితురాళ్లు మరో అరగంటలో వస్తున్నారు. (ఈ సంగతి ముందే తెలిసిన) మీ అమ్మగారు మూడింటికి నీరసంగా ఉందని ఫ్రిజ్ లోని పాలతో బోర్న్విటా కాచుకొని (ఏకంగా రెండు గ్లాసులు) తాగేశారు! త్వరగా డైరీ దుకాణానికి వెళ్ళి రెండు పాల ప్యాకెట్లు తీసుకు రండి." అంది గోపిక.

గోపీకృష్ణ డైరీ దుకాణానికి వెళ్ళి రెండు ప్యాకెట్లు తీసుకొని, అర్ధలీటరు 27 కనక ఏభైనోటూ, అయిదురూపాయల బిళ్లా ఇచ్చాడు, డైరీ కౌంటర్ వాడు "అయ్యా గోపీకృష్ణ గారూ, ఇది జాలీ నోటు! మరోటి ఇవ్వండి-,"అన్నాడు. గోపికృష్ణ వంద నోటిచ్చాడు. డైరీ దుకాణం అతను ఓ ఏభైనోటూ, ఒక రూపాయీ తిరిగి యిచ్చాడు. గోపీకృష్ణ తనకి అందించిన రెండు ప్యాకెట్లనీ సంచిలో వేసుకొని ఇంటికొచ్చాడు. భార్య కాలేజీ స్నేహితురాళ్లెలా ఉంటారోనన్న ఆతృతవల్ల దుకాణం వాడు తిరిగిచ్చిన ఏభై నోటుని గురించి ప్రశ్నించాలని అతగాడికి తట్టలేదు.

తీరా యింటికి వెళ్ళేసరికి, "నాకో అయిదువందలిచ్చి, మీరో రెండు గంటలసేపు అలా బీచ్ లో తిరిగి రండి. టీ, టిఫిన్ల తర్వాత వాళ్ళతో షాపింగ్ కి వెళ్ళాలి." అంది గోపిక.

గోపీకృష్ణ మారు మాట్లాడక ఓ వెయ్యి తీసి యిచ్చాడు. "నాకిప్పుడు బయటకుపోయి తిరిగే ఓపిక లేదు. మేడమీది గదిలో ఉంటాను. నన్ను మీ స్నేహితురాళ్ళకి పరిచయం చేసే ఉద్దేశ్యం ఉంటే చెప్పు, బట్టలు మార్చుకొంటాను!" అన్నాడు.

"శుభ్రంగా స్నానం చేసి, బట్టలు మార్చుకొని , మీరు 799 రూపాయిలు పెట్టి కొన్న 'భారత దేశపు స్త్రీలు' పుస్తకాన్ని చదువుతూ కూర్చోండి. వాళ్ళకి మన డూప్లెక్స్ చూపించి, ఆ వంకన మిమ్మల్ని చూపిస్తాను. సరేనా?" అంది. గోపీకృష్ణ మేడమీది గదిలోకి వెళ్ళగానే, వెన్నంటి వెళ్ళిన గోపిక బయటనుంచి తాళం వేసి కిందకు దిగింది.

ఇంట అతిథి మర్యాదలు చేశాక, అత్తగారికి జాగ్రత్తలు చెప్పి, గోపిక స్నేహితురాళ్లతో తోడుగా వెళ్లిందే కానీ, ఏమీ కొందామన్న ఉద్దేశ్యంతో కాదు. అయినా బయటకు వెళ్ళేటప్పుడు పర్సులో తగినన్ని నోట్లు లేకపోతే పర్సూ, దానితోబాటు తానూ చిన్నబుచ్చుకోవాలి. కానీ ధమాల్ మాల్ లో అడుగుపెట్టిన తర్వాత తమకం ఆపుకోలేక, 'మా పనిమనిషికి ఉగాది కానుక' అని దర్పంగా స్నేహితురాళ్లతో అంటూ, ఓ బెంగాలీ నూలుచీర తీసుకొంది. ఖరీదు 950. నాలుగు రెండువందల నోట్లూ, మూడు ఏభై నోట్లూ కాష్ కౌంటర్లో ఇచ్చింది. వాడు మెషీన్ లో నోట్లు గిర్రున తిప్పి,"మేడమ్, మీకెవరిచ్చారో తెలియదు కానీ ఈ మూడు ఏభై నోట్లూ నకిలీవి!" అన్నాడు వాటిని తిరిగి ఇస్తూ. గోపిక తెల్లమోహం వేసి పర్స్ లో ఉన్న ఓ వంద నోటు తీసిచ్చింది. పర్స్ లోపలి మరో జిప్ లాగి ప్రియప్రదంగా దాచుకొన్న అయిదు పది రూపాయల నాణేలిచ్చి, 'అమ్మయ్య పరువు దక్కింది!' అనుకొంది. ఇంటికి వెళ్ళగానే భర్తని కడిగేయాలనుకొంది.

గుమ్మంలో అడుగు పెడ్తూండగానే అత్తగారు విరుచుకుపడింది. "ఏం చోద్యమే తల్లీ! నా కొడుకుని గదికి తాళం వేసి బంధించి, తాళం కూడా తీసుకు పోయావు. వాడికి పడి చావడానికి నీ స్నేహితురాళ్ళు రంభలా, ఊర్వశిలా? (అలాగని నువ్వూ పొడిచేసిందేమీ లేదులే!) కరెంటు పోయి, ఏసీ ఆగి, ఉక్కపోతతో వాడిందాకట్నుంచీ ఒకటే అరుపులు! పోయి తలుపు తియ్యి!"

"అత్తయ్యా తాళం పోపుల డబ్బాలో పెట్టానని మీకు చెప్పాను. మరిచిపోయారు. అయినా మీ అబ్బాయినే నా స్నేహితురాళ్ళు కొరుక్కుపోతారన్న భయంతో అలా-చేశానే తప్ప మరెందుకో కాదు. ఇదుగో వెడ్తున్నా!" అంది గోపిక.

"ఇప్పుడెందుకులే? వాడు వరం-

డాలోకి వెళ్ళి, నీళ్లగొట్టం పట్టుకొని కిందకి దిగి, కాఫీతాగి బయటకి వెళ్ళాడు! ఇంతకీ చేతిలో ఆ రంగుల సంచీ ఏమిటి?"

"వదినగారికి నూలు చీరలిష్టమని బెంగాలీ నూలుచీర కొన్నానత్తయ్యా! రేపు పండగలు వచ్చినప్పుడు పెట్టవచ్చు. ఇదిగో, మీరు చీర పైకి తీసి చూస్తూ ఉండండి, నేను స్నానం చేసి వస్తాను," అని గోపిక అక్కణ్ణుంచి తప్పించుకొని, ఓ సారి అలా వంటింట్లోకి వెళ్ళి, ఇలా బయటకు వచ్చి, మేడెక్కి, పర్సులోని తాళం తీసి తలుపులు తెరిచింది.

రాధాకృష్ణభార్యరాధికఆశనివారం ఉదయం ఉప్మా చేస్తోంది. ఉన్నట్టుండి గట్టిగా అరిచింది. "ఏవండోయ్, ఉప్పు నిండుకొంది. వెంటనే తీసుకురండి!" పోపు నూనె వేడెక్కుతున్న మూకుణ్ణి గ్యాస్ స్టవ్ మీదనుంచి తీసేసి పక్కన పెట్టింది.

"ఎందుకమ్మా వాణ్ని తొందరపెట్టడం? ఏదైనా వండుతున్నప్పుడు కావల్సిన వస్తువులన్నీ ఉన్నాయో లేదో చూసుకోవాలి. నన్ను వండనీయకుండా బద్ధకస్థురాల్ని చేసేస్తున్నావ్! దొరయ్య దుకాణం పక్కనేకదా?నేనుతీసుకువస్తాలే," అంటూ లేచింది రాధాకృష్ణ తల్లి..

"నా బీరువా మధ్య అరలో, కుడివైపున మొన్న పండుగులకి మా అమ్మ పెట్టిన ఎండుగడ్డిరంగు పెద్దాపురం సిల్కుచీర మడతల మధ్యన డబ్బులున్నాయి. అవి తీసుకు వెళ్ళండి. తాళాలు బీరువాకే ఉన్నాయి," రాధిక అంది.

"ఆ నిర్లక్ష్యమే ఉండకూడదు. ఈ కాలంలో పనిమనుషులనీ, పిల్లల్నీ నమ్మమని లేదు. జాగ్రత్తగా ఉండాలి!" అంటూ మూడు హ్రస్వ వాక్యాలతో ఓ పీకుడు పీకి, కోడలు చెప్పిన చీర మడతల్లోంచి ఒక ఏభై నోటు తీసి, బీరువా తలుపులకి తాళం వేసి, తాళాల్ని వంటగదిలో మేకుకి తగిలించి, ఏభై నోటుని కోడలికి చూపించి, ఓ చిన్నసంచీ తీసుకొని బయలుదేరింది.

కొట్టు దొరయ్య ఆమె అడిగిన కిలో ఉప్పూ, వంద గ్రాముల అవాలూ ఇచ్చి నోటు తీసుకొన్నాడు. నోటు పిటపిటలాడుతూ బెళుసుగా ఉంది. "అమ్మగారూ ఇది జాలీ నోటు. చెల్లదు!" అన్నాడు దాన్ని తిరిగిస్తూ.

"అలాగనా? వెర్రిదాన్ని చేసి కూరలమ్మి (నెరజాణ కోడలు) ఇచ్చిందనుకొంటా. సరే, సరుకులు నీ దగ్గరే ఉంచు. ఇంటికి పోయి సొమ్ములు తీసుకొచ్చి, వీటిని తీసుకుపోతాను." అంది.

"అదేంటమ్మగారూ, అలాగంటారు? సరుకులు తీసుకుపొండి. మీదగ్గరి డబ్బులెక్కడికిపోతాయి? అబ్బాయిగారితో ఎప్పుడైనా పంపించండి,పర్వాలేదు,"అన్నాడు.

"అలాకాదయ్యా! క్షణకాలమైనా ఉప్పుని అప్పుగా తీసుకోకూడదు! ఇప్పుడే చిటికలో వస్తాను" అని రాధాకృష్ణ తల్లి ఇల్లు చేరింది. నోటు రాధిక చేతిలో పెడ్తూ, "నోటు చెల్లదట! తర్వాత ఇవ్వొచ్చులెండని దొరయ్య అంటూన్నా ఉప్పూ, నూనె అప్పుగా కాని, అరువుగా కానీ తీసుకోరాదని వచ్చేశాను. సాయంకాలం ఏ గుడికో వెళ్ళి హుండీలో పడేయ్! నోటు సంగతి దేవుడే చూసుకొంటాడు!" అంది.

బట్టలు మార్చుకొంటున్న రాధాకృష్ణ వీళ్ళ మాటలు విని, ఒక్క ఉదుటున తయారై, బయలుదేరి దొరయ్య కొట్లోంచి ఉప్పు కొని, తీసుకొచ్చి అందించాడు. అతగాడికి ఉప్మా అంటే మహా ప్రీతి.

"నా గురించీ, లావెక్కిపోతున్న నా మనవల గురించీ ఆలోచించక, నీ మొగుడి నోటికి తగిలేటట్లుగా జీడిపప్పు లావుగా వెయ్యి!" అంది రాధాకృష్ణ తల్లి. కన్నపేగు మరి?

"అదేమిటత్తయ్యా, ఆలా మాట్లాడుతున్నారు? మీరు మీ అబ్బాయిని గురించి ఆలోచిస్తే, మీ మనవల సంగతి నేనాలోచించాలి కదా? వాళ్ళ నోళ్లని అదుపులో పెట్టకపోతే మరింత లావెక్కిపోతారు.. పావుకిలో జీడిపప్పు తెస్తే ఒక్క ఊపులో మీ అబ్బాయీ, ఆయనగారి ఇద్దరి పిల్లలూ లాగించేశారు. నోటికి జీడిపప్పు తగలాలంటే ఉన్నట్టుండి ఎక్కణ్ణుంచి తీసుకు వచ్చేది? అయినా ప్రతిదానికీ మీకు తాపత్రయం ఎక్కువైపోయింది! "

"లావెక్కిపోతావన్న నీకున్న భయం మూలాన అందరి కడుపులూ మాడ్చేస్తున్నావు! సరేలే! దేవుడిగూట్లో వత్తుల డబ్బా పక్కనున్న డబ్బాలో నిత్య నైవేద్యం కోసం దాచిన జీడి పప్పు ఉంది. తీసుకొని



వెయ్యి." అంది రాధాకృష్ణ తల్లి.

రాధిక డబ్బా మూత తెరిచి అందులో ఉన్న రెండంటే రెండు జీడి పలుకుల్ని అత్తగారికి చూపిస్తూ, "వీటిని వేసేస్తే మీకు రేపటి నైవేద్యానికి ఉండవు. అయినా అవి ఎవరి పంటికి తగులుతాయో కూడా తెలియదు! గొడవ జరుగుతుంది! ఏం చెయ్యమంటారు?"

"వాటిని డబ్బాలోనే ఉంచు. దొరయ్య కొట్టుకి వెడ్తే తుప్పుపట్టిన డబ్బాలోంచి ముక్కవాసన వేస్తున్న జీడిపప్పునీ అంటకడ్తాడు. సాయంత్రం "ఎనీ అండ్ ఆల్వేస్ ఫ్రెష్ మాల్" లో కొని తీసుకువస్తాను. ప్రస్తుతానికి అల్లం, పచ్చిమిరపకాయలూ బాగా దట్టించి వేస్తే చాలు. అమ్మా, నువ్వుపోయి ధ్యానం చేసుకో," అని రాధాకృష్ణ సర్ది పారేశాడు.

ఆ సాయంత్రం ముగ్గురు స్నేహితులూ బీచ్ ఒడ్డున కలుసుకొన్నారు. 'శ్యాంగోపాలవర్మ 'అమల అబల కాదు' సినిమా చూసిన తర్వాత, 'అత్తా కోడళ్ళ' మధ్య చిన్న చిన్నగా వంకరమాటలూ, వ్యంగ్యాలూ దొర్లుతున్నాయి. అవి చిలికి చిలికి గాలివానలయ్యే ప్రమాదం గోచరిస్తోంది,' అనుకొంటూ తమ యింటి పరిస్థితుల్ని ఒకరికొకరు చెప్పుకోవడం ప్రారంభించారు.

ఉన్నట్టుండి బాలకృష్ణ 'హా తెలిసెన్' అని పొలికేక పెట్టాడు.

"ఏం తెలిసింది, వంకరమాటల కారణమా? ఆర్కేమిడీస్ సూత్రమా?" రాధాకృష్ణ అడిగాడు.

"అవును, వర్మగారి సినిమా స్త్రీలమీద చూపిన పార్శ్వ దుష్ఫలితం వంకరమాటల కారణం! అంతేకాక నకిలీనోట్ల ఉదంతం!"

"అదెలా?"

"టిక్కెట్టుధర 120. త్రీడి కళ్ళజోడు అద్దె 20. పూచీకత్తు 50. మొత్తం 190 చెల్లించి టికెట్ కొనుక్కునాం. ఆటయినతర్వాత ఆ తెర గేటు బయట ఇద్దరునిల్చుని కళ్ళజోడు వాపసు చేసిన వారికి ఏభై నోటందిస్తు వచ్చారు. అనుమానం కలక్కుండా కొందరికి రెండు ఇరవైలూ, ఒక పదీ, లేక మూడుపదులూ, ఒక ఇరవై ఇలా ఇచ్చుకొంటూ పోయారు. ఏభైలే కాదు ఆ పదీ ఇరవైలలో కూడా నకిలీ నోట్లు ఉండొచ్చు. అలా ఇచ్చిన నోట్లలో ఖచ్చితంగా బహు శాతం నకిలీవే అయ్యుండాలి? రాధాకృష్ణ చెప్పిన ఉప్మాలో జీడిపప్పులాకాక, నకిలీ నోట్లు చాలామందికి మనలాగే పళ్లమధ్య రాళ్లలా తగిలే ఉంటాయి. ఇప్పుడే నా పోలీసు ఫ్రెండ్ దామోదరానికి ఫోన్ చేస్తాను."

బాలకృష్ణ దామోదరానికి ఫోన్ చేసి సంగతి చెప్పాడు. "ఉప్పందించినందుకు థాంక్స్ రా! వెంటనే రంగంలోకి దూకుతాను," అంటూ దామోదరం ఫోన్ పెట్టేశాడు.

మర్నాడుదయం దినపత్రికల్లో తాటికాయలంత అక్షరాల్లో వార్త! దూరదర్శన వాహినుల్లో పదే పదే పగిలిన వార్త! 'చాపకింద నీరులా నకిలీ నోట్ల దందాలను చేస్తున్న ముఠాలపై ఆకస్మిక దాడి! యిరు తెలుగు రాష్ట్రాలలోనూ పలువురి అరెస్ట్! శ్యాంగోపాల్ వర్మ ప్రమేయం లేదని అధికారుల వివరణ' వివరాలు 2వ పేజీలో అని పత్రికలు ముద్రించాయి. పది గంటల ప్రసారంలో మా ప్రత్యేక విలేకరితో వర్మగారి ముఖాముఖి అని ప్రసార వాహినిలు ఘోషించాయి.

# మన తెలుగు భాష



తుమ్మూరి రాంమోహనరావు

## 1.భారతీయ భాష మన తెలుగు భాష

ఒక భాష విశిష్టత తెలియాలంటే ఆ భాషలో వచ్చిన సాహిత్యము గురించి తెలియాలి. సాహిత్యము సంస్కృతి మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఏదైనా భాషగురించి తెలుసుకోవాలంటే ఆ భాషమాట్లాడే ప్రాంతాలు, పరిసరాలు, సంస్కృతి చరిత్ర స్థూలంగానైనా తెలియాలి. భాష, సంస్కృతి, చరిత్ర , సాహిత్యము పరస్పరాధారిత అంశాలు.

ఒకప్పుడు అంటే పూర్వకాలంలో భారతదేశంలో ఛప్పన్న(56)రాజ్యాలు ఉండేవని అంటారు. ఇప్పుడు మాత్రం అందులో సగం 28 రాష్ట్రాలున్నాయి. 8కేంద్ర పాలిత ప్రాంతాలున్నాయి. ఒకే మాతృభాష కలిగిన రాష్ట్రాలు ఒకటి కంటే ఎక్కువ ఉన్న రాష్ట్రాలు చాలా ఉన్నాయి. కనుక మన రాజ్యాంగంలో 22 భాషలు గుర్తించబడ్డాయి.

అలా మన భారత రాజ్యాంగంలో గుర్తించ బడిన 22 భాషలలో తెలుగుభాష ఒకటి. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ , ఆంధ్రప్ర దేశ్ లకు మాతృభాష తెలుగు. ప్రపంచ వ్యాప్తంగా

### అచ్చులు

అ ఆ ఇ ఈ ఉ ఊ
ఋ ౠ ఌ ౡ
ఎ ఏ ఐ
ఒ ఓ ఔ

### ఉభయాక్షరములు

అం అః

### హల్లులు

క ఖ గ ఘ ఙ
చ ఛ జ ఝ ఞ
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ల వ శ
ష స హ ళ క్ష
ఱ

తెలుగు మాట్లాడే వారి సంఖ్య తొమ్మిది కోట్లకు చేరుకున్నది. ఎక్కువగా మాట్లాడే భాషలలో ప్రపంచ స్థాయిలో 14వ స్థానంలో ఉన్నది మన తెలుగు భాష.

తెలుగు కాకుండా మిగతా భారతీయ భాషలు,హిందీ,తమిళ్,గుజరాతీ,మరాఠీ,మలయాళం , సంస్కృతం,కన్నడ,బెంగా లి, ఒడియా , ఉర్దూ , పంజాబీ,అస్సామీ, కొంకణి, మైథిలి,నేపాలి,కశ్మీరి, సింధీ, డోగ్రీ, బోడో ,సంతాలి, మణిపురి.

మన మాతృభాష తెలుగు దక్షిణాది భాషల్లో ఒకటి. తెలుగు రాష్ట్రాల చుట్టూ ఉన్న ఒరిస్సా , మహారాష్ట్ర,కర్ణాటక, కేరళ,తమిళనాడు భాషల పదాలతో పాటు, భారతీయభాషలకు మాతృస్థానంలో ఉన్న సంస్కృతం మరియు మన ప్రాంతం కొంత కాలం మహమ్మదీయుల పరిపాలన, మరికొంత కాలం, ఆంగ్లేయులు ఆధిపత్యంలో ఉన్నందున ఉర్దూ , ఆంగ్ల భాషల పదాలు కూడా మనకు తెలియకుండానే ఉపయోగిస్తున్నాము.


ఇప్పుడు మన తెలుగుభాష గురించి మనకెంత తెలుసు, ఏమి తెలుసు, ఎలా తెలుసు, ఎందుకు తెలుసు అని ప్రశ్నలు మనకు మనమే వేసుకుంటే .....




ముందుగా భాష అంటే ఏమిటో , దాని అవసరమేమిటో తెలుసుకుంటే గాని భాష యొక్క ప్రాముఖ్యత ఏమిటో తెలియదు. అనేక తరాలుగా మన తాత ముత్తాతలు మాట్లాడిమనకు వారసత్వంగా అందించిన తెలుగు భాష స్వరూప ,స్వభావాలు తెలుగు వారిగా మనకు తెలియడమే కాకుండా మన ముందు తరం వారికి అందజేయాల్సిన బాధ్యత కూడా ప్రతి తెలుగు పౌరుడికీ ఉంది.

భాష అంటే మన మనస్సులో ఉన్న భావాన్ని శబ్దరూపంలో అంటే మాట లేదా వాక్కు రూపంలో తెలియజేసేది.మనకు తెలియకుండానే మనలో భాష నిలచి ఉంటుంది. ఏ వస్తువును, వ్యక్తిని, స్థలాన్ని చూచినా వెంటనే అది భాషలోకి మారి పోతుంది. అమ్మ కనిపించగానే అమ్మ అనే మాట స్ఫురిస్తుంది. ఆవును చూడగానే ఆవు అని అనుకుంటాం మనస్సులో. అలాగే మన చుట్టూ ఉన్న ప్రతీదీ మాటలోనికి మారిపోతుంది. అది తెలుగా, ఇంగ్లీషా, ఉర్దూ నా లేదా సంస్కృతమా లేదా ఇంకేదైనానా అనేది వారివారి పెరిగిన పరిసరాలను బట్టి ఉంటుంది.

ఎవరికి వారు మనం ఉదయం లేస్తూనే మన చుట్టూ ఉన్న అన్నింటినీ ఏయే పదాలతో గుర్తిస్తున్నామో గమనిస్తే మనకు భాష మీద అవగాహన ఏర్పడుతుంది. రెండవది మనం లేస్తూనే అమ్మతోనో, నాన్నతోనో , చెల్లెలు, అక్క , తమ్ముడు, అన్న, ఇతర కుటుంబ సభ్యులు,బయటైతే మిత్రులు, ఉపాధ్యాయులు, ఇంకా తెలిసిన వారితో ఎలా మాట్లాడుతున్నామో ఒక సారి మనకు మనము పరిశీలించినప్పుడు గాని మనకు మన భాష అంటే ఏమిటనే విషయం తోచదు.




మన చిన్నతనంలో మన చెవిలో పడిన మాటలే మనకు తెలియకుండా మనలో భాషను రూపొందిస్తాయి. అయితే ఈ భాషలో కూడా ప్రాంతాన్ని బట్టి, పరిసరాలను బట్టి , మరికొన్ని ప్రభావాల వల్ల కూడా భాషలో కొన్ని తేడాలు కనిపిస్తాయి. ఆ తేడాలను కూడా మనకు తమలియకుండానే గమనిస్తాము. అలవాటు పడతాము. పల్లెటూరునుండి వచ్చిన వారి భాషలో కొంత యాస కనిపిస్తుంది. అలాగే పల్లెటూరు వారికి పట్నం యాస తెలుస్తుంది.

ఇక ఇప్పుడు మన మాతృభాష తెలుగు పుట్టి పూర్వోత్తరాలలోకి పోయి చూద్దాం ఒకసారి.


2 తెలుగు భాష వర్ణమాల

చిన్నప్పుడే అఆ ఇఈలు నేర్చుకున్నాం కదా! మళ్లీ ఈ వర్ణమాల గురించి ఎందుకు అని కొంత మందికి అనిపించవచ్చు. అప్పుడు చిన్నతనంలో అంతగా ఆలోచన వికసించని సమయంలో ఉపాధ్యాయులు ఏది చెబితే అది అనటమో, రాయటమో చేస్తాం. ఆ తరువాత పదాలు వాక్యాలు నేర్చుకోవటం , చదువులో పడిపోవటం ఎవరికైనా సహజమే. మళ్లీ చిన్నప్పటి వర్ణమాలను పరిశీలించి చూసేంత సమయం దొరకక పోవచ్చు లేదా చూడాలన్న ఆలోచనే కలుగక పోవచ్చు .

నా స్వానుభవం గురించి కూడా ఇక్కడ మీకు చెప్పాలి. అందరికి లాగా నాకు మా బాపు అ ఆ ఇ ఈ లు నేర్ప లేదు. దానితో నాకు అక్షరాలన్నీ తెలిసినా గడగడా అ నుండి క్ష వరకు వచ్చేవి కావు. అలా ఎందుకు జరిగిందంటే మాంటిస్సోరీ పద్ధతిలో అట్ట ముక్కల మీద విడి విడి అక్షరాలు రాసి చూపించి వాటిని గుర్తు పట్టి చదివే పద్ధతిలో నేర్పారు.ఆయన ఉపాధ్యాయ శిక్షణలో నేర్చుకున్న దాన్ని నా మీద ప్రయోగ పూర్వకంగా చేసి చూసారు. దానితో అందరి వలె కాకుండా అక్షరాలన్నా రాకముందే కమల, పలక, అరక,పడక వంటి పదాలతో అభ్యాసం చేయించారు. దాంతో చాలా వేగంగా నేను భాషను నేర్చుకున్నాను. చాలా చిన్న వయస్సులోనే పెద్దతరగతి పుస్తకాలు చదవటం అలవాటయింది. ఇంతకీ చెప్పదలచుకున్నదేమిటంటే తరువాత తరువాత అచ్చులు, హల్లులు, ఉభయాక్షరములు మొదలైనవన్నీ భాషాభాగాలు వంటి వ్యాకరణ విశేషాలు నేర్చుకున్నా , ఎం. ఎ . తెలుగు చేసినప్పుడు గానీ మన భారతీయ భాషల వర్ణమాల లోని భేదాలేమిటో తెలిసి రాలేదు.తెలుగు భాషకు అక్షరాలు యాభై ఆరు, అని చిన్నప్పుడు నేర్చుకున్న మాట తరచి చూస్తే ఏవీ యాభై ఆరు కనిపించడం లేదేమిటి ఇప్పుడు అని సందేహం కలిగింది. ఇంక లోతుకు వెళ్లి చూస్తే మన కంటే ఇంకా చెప్పాలంటే చాలా భారతీయ భాషలకంటే ముందు పుట్టిన సంస్కృత భాష వర్ణమాలలో కేవలం ఏభై అక్షరాలే కనుపించాయి అరే , మన తెలుగులో పదహారు అక్షరాలు ఎందుకు ఎక్కువ ఉన్నాయి అవి ఏమిటి అన్న ఆసక్తి కలిగింది.

(సశేషం)

# గళ్ళ నుడికట్టు



## ఆధారాలు - అడ్డం

1) వినాయకుడికి ఏడుటన్నుల లడ్డు ఇచ్చిన ఊరు

4) గుర్రం ఎక్కేవాడు, అక్షరాలు అటూఇటూ

6) సన్మానంలో కప్పే జంట శాలువ

9) పర్వతము

13) వంచన

14).... రోజు, పసందైన రోజు

16) గాడిద

17) పోకలు కాకపోతే, అక్షరాలు అటూఇటూ

18) ఒక గుడి, రెండు ...?

20) కృష్ణార్జునులయుద్ధం తెచ్చినాయన, అట్నుంచి

22) రాతిమీద చెక్కించిన శాసనము

25)మున్ముందు ఏమవుతుందో తెలీదు అని దీనర్థం

28)తిండికి తిమ్మరాజు,పనికి..అక్షరాలు అటూఇటూ

30) చల్‌చల్ గుర్రం...గుర్రం,అక్షరాలు అటూఇటూ

32) మర్దించి

33) దొడ్లో ఇవి పరిపిస్తారు

35) చెట్టునుంచి పడిపోయి, అట్నుంచి

36) ఆకళింపు, అక్షరాలు అటూఇటూ

39)పెళ్ళిముందు చేసే తంతు,అక్షరాలు అటూఇటూ

40) ఇది చెయ్యనివాడు సోమరిపోతు

41)... బెట్టిన పాలు పొడయిపోవు !

42) శరం

43) ఎర్ర కలువలు

45) విప్పటం కష్టమయిన ముడి, అట్నుంచి

47) బోధపడినది, అక్షరాలు అటూఇటూ

49) మందుకు ఉపయోగించే వేరు

50) కోరితే ఇక్కడి కోతిని తీసుకువస్తారా ?

53) మసిపూసి ఈ కాయ చేస్తారా?, అట్నుంచి

54) పెరుగును వాడే ఒక పిండివంటకం

55) వారధి

56) సరిపడని, అక్షరాలు అటూఇటూ

58) కాలువ, అట్నుంచి

60) ఒక రాసే సాధనము

62) బావి తవ్వింతర్వాత ఇది ఒక్కొక్కటి దింపుతాం

63) కష్టాలకోర్చుకున్ననే, ఏమవుతుందోయ్ ?

67) హల్లులకు ముందు

69) ఎక్కువ ప్రేమతో అన్యోన్యముగా ఉండుట

71) అపకారం, అట్నుంచి

72) భూమిని తవ్వి ఇది తీస్తుంటారు

73)వరదొస్తే ముంపుకుగురయ్యే ప్రాంతం,అట్నుంచి

76) పాప ఇది తిప్పుకోకుండా ఏడ్చిందా?,అట్నుంచి

78) నడుము

79) అమ్మ చెల్లెలు, అట్నుంచి

81) తేలిక, అక్షరాలు అటూఇటూ

83) పండితుల కాకపోతే ?, అట్నుంచి

85) మిక్కిలి సమృద్ధి

86) తండ్రి తమ్ముడు

88) కెంపుల్లా ఎర్రగా ఉంటాయి ఇవి

90) ఏ నడకలతో భూదేవి పులకించింది ?

91) దాపరికాలు, అక్షరాలు అటూఇటూ

93) ఉద్యోగస్థుల శాంతియుత ఆయుధం

95) నటుడు .. గోపాలరావు

96) నీటికోసం తవ్వేది

98) విపక్షాలవారు ప్రభుత్వ బడ్జెట్‌ని ఏవంటారు?

99) సరుకులు నిలవ చేసే చోటు

101) మూతి ...తో అసంతృప్తిని ప్రకటిస్తారు

103) పాడేది

104) నడపువాడు, అట్నుంచి


105) ఆవిడే రంభట ! ఎవరావిడ ?

106)మంచివంకాయలతోపాటు ఇవికూడా ఉంటాయి

## ఆధారాలు - నిలువు


1) కూర్మము
2) ఈ పదార్థాలను బస్సులో తీసుకెళ్ళనివ్వరు
3) ఒక అప్సరస
4) పాపీ .... , అక్షరాలు అటూఇటూ
5) రాముడి తమ్ముడు, అక్షరాలు అటూఇటూ
7) కొమ్మలు, అట్నుంచి
8)పెద్దజడకోసం వాడేది,అక్షరాలు అటూఇటూ
10) తాజ్‌మహలు కోసం వాడినరాయి
11) నిద్రలో వచ్చేది, అట్నుంచి
12) ... మంచి బాలుడు,అక్షరాలు అటూఇటూ
15) పూత
19) ... ఎగిరిపోవాలీ, ఎలా .
21) ఏనుగును ఎక్కటం
22) గురువు దగ్గర చేసేది
23) .. పాపం తలా పిడికెడు, అట్నుంచి
24) పడిపోవుట, అట్నుంచి
26) జామకాయలు ఇలావుంటే బాగుంటాయి
27) కొత్తది
29) మన్మధుడు, అట్నుంచి
30) కూతురికి ఇది పెట్టి పంపిస్తారు
31) ఈ దోసకాయల గురించి విన్నారా ?
33) ఆయిదవకు ముందు
34) నిండా .... ఛలి వుంటుందా ?
36) గట్టిగా కేకవేసి
37) దుఃఖము
38) కడవ, అట్నుంచి
41) నాసికాభరణం
43) దగ్గర
44) సాధారణం, అట్నుంచి
46) గ్రామము
48) ఆటంకము
50) కోతి లాంటిదే
51) ఈసేవ కన్న కొంచెం ఎక్కువ
52) చివర, అట్నుంచి
53) బడికి బహువచనం ?
54) నివాసస్థానము
57) ధైర్యం గల అమ్మాయి
58) ఇది ఉందికదా అని మాట్లాడేస్తుంటాం, అట్నుంచి
59) కొందరు భార్యల్ని ఇలా సంబోధిస్తుంటారు
61) లేచి పడేది, అట్నుంచి
62) రెండుకు ముందు
64) పోలీసుకి పర్యాయపదంగా ఇది వాడుతుంటాం
65) తాతకు నేర్పకూడనివి
66) బాగా తిను, అట్నుంచి
68) నోళ్ళు నొక్కుకునేవాళ్ళు, అట్నుంచి
70) గాంధీ గారు ఇవితాగేవారట
74) దేశ ప్రజల జీవనస్థితికి ఇది కొలమానం
75) పిసినారితనం
77) ఒకరకమైన ధ్వని, అక్షరాలు అటూఇటూ
79) ఎన్ని అని అడిగితే ఏం చెపుతాం, అట్నుంచి
80) పగలు తర్వాత వచ్చేది
82) భద్రాద్రి రామాలయం కట్టించింది, అట్నుంచి
84) రుచి
85) ...... కొండగాలి,నువ్వు కొంటెచూపుచూస్తేనే
86) తండ్రి
87) కొయ్య చెక్కటానికి వాడే పనిముట్టు
89) అడ్డం కాదు
90) ఇది కొట్టించడం అంటే మోసం చేయడం
92) వంటి మెరుపు
94) పెద్ద సుత్తి, అక్షరాలు అటూఇటూ
96) ఇరవై మణుగులు
97) చతుర లాగానే
99) ఏనుగును బంధించటానికి తవ్విన గుంత
100) తపస్సుచేసేవాడు
101) పరిమళం, అట్నుంచి
102) పెద్దవాళ్ళని ఇది పట్టాలా ?
103) చిన్నపిల్లలు తాగేవి

## మార్చి నెల గళ్ళనుడి కట్టు సమాధానాలు






# ఎలెక్షన్ల తయారీ



RNI No. TELTEL/2011/39497 APRIL 2024 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st April Date of Posting:8th April



Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-50000